AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 101 | బుధవారం 22, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేయి చేసుకోవడం సంచలనంగా మారింది. జిల్లాలోని పోచారం మున్సిపాలిటీ ఏకశిల నగర్‌లో ఎంపీ పర్యటించారు.



2 లో..

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. ఈ మహాకుంభమేళాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా పాల్గొననున్నట్లు తెలిసింది.



2 లో..

పదేళ్ల కాలంలో ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ వాళ్లు ఇప్పుడు విమర్శలుచేయడం విడ్డూరంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు.



2 లో..

## దావోస్‌లో తెలంగాణ
# పెట్టుబడుల వేట

- కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు
- తెలంగాణ ప్రభుత్వంతో యూనిలీవర్ ఒప్పందం




2లో



వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు ,అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు.

తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్

సమావేశంలో సిఎం రేవంత్ చేసిన సూచనలను అంగీకరించిందని చెప్పారు.

కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలీవర్ ముందుకు వచ్చింది. ఇక్కడ పామాయిల్ పెంపకం కారణంగా యూనిట్ పెట్టాలని దావోస్‌లో జరిగిన



# కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం

- రైతుల శాపనార్థాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది
- ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు

2లో




పూర్తి 2లో

# కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

## 16కు చేరిన నక్సల్స్ మృతుల సంఖ్య

ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. కులారీ ఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య మంగళవారం ఉదయం కూడా ఎదురుకాల్పులు జరిగాయి.



## నక్సలిజానికి గట్టి
# దెబ్బ తగిలింది

- నక్సల్స్ రహిత భారత్‌కు అడుగులు
- త్వరలోనే నక్సల్స్‌లేని భారత్ : అమిత్‌షా

ఛత్తీస్‌ఘడ్‌లోని గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మంగళవారం14 మంది నక్సలైట్లు మృతిచెందారు. ఆ మృతుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ నేత జయరాం అలియాస్ చలపతి కూడా ఉన్నారు. ఈ ఘటనపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ తగిలిందన్నారు. నక్సల్స్ రహిత భారత్ దిశగా కీలక అడుగు పడిందన్నారు. మన భద్రతా దళాలకు ఇది గొప్ప విజయమన్నారు.

వార్త 2లో

## బీజేపీ చాలా ప్రమాదకర పార్టీ : కేజ్రీవాల్

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :



అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ రెండు విడతలుగా విడుదల చేసిన సంకల్ప్ పాత్ర ఇటు ఢిల్లీకి, అటు దేశానికి ప్రమాదకరమని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హెచ్చరించారు. తాము ఉచిత విద్యను అందిస్తుంటే వాళ్లు అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత విద్యను నిలిపివేస్తారని అన్నారు. నాలుగు రోజుల క్రితం విడుదల చేసిన తొలి సంకల్ప పాత్రలో మొహల్లా క్లినిక్‌లు ఆపేస్తామని ప్రకటించారని మంగళవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ కేజ్రీవాల్ చెప్పారు. బీజేపీకి అధికారం ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యను సైతం నిలిపివేస్తారని అన్నారు. అర్హులైన విద్యార్థులకు మాత్రమే ఉచిత విద్య ఇస్తామంటున్నారు.

## ప్రజావాణికి 5736 దరఖాస్తులు రాక

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 5736 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 132, విద్యుత్ శాఖ కు సంబంధించి 131, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 43, ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 01, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 5332 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 97 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి, స్వీకరించారు.



# చిత్ర నిర్మాతల ఇళ్లపై ఐటి దాడులు

దిల్ రాజు, మైత్రీ మూవీ మేకర్స్ ఇళ్లు కార్యాలయాల్లో సోదాలు

పూర్తి 2లో



# పోలీస్ పహారా మధ్య గ్రామసభలు

ప్రజా వ్యతిరేకతకు ఇదే నిదర్శనం
మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

పూర్తి 4లో

# యువత జీవితాలతో ఆడుకుంటున్న బిజెపి

## బిజెపి పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలు
## ఘాటు విమర్శలు చేసిన రాహుల్

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :



:భాజపా పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ ఘటనలు నమోదవుతున్నాయని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. పేపర్ లీక్‌లను యువత హక్కులను కాలరాసే ఆయుధంగా కాషాయ పార్టీ మార్చుకుందని ఆరోపించారు. 'భాజపా పాలిత రాష్ట్రాల్లో నిత్యం ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. నిరసనలు చేపట్టిన బీపీఎస్‌సీ అభ్యర్థులపై పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. అభ్యర్థులను కలిసినప్పుడు తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. పేపర్ లీక్ అయితే.. కచ్చితంగా అది సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతుంది. ప్రస్తుతం అభ్యర్థులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. గాంధేయ మార్గంలో నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు దాడికి యత్నించారు. బాధితులపై కేసులు పెట్టారు' అని రాహుల్ గాంధీ వీడియో పోస్టు పెట్టారు.

# రియల్‌ఎస్టేట్ బ్రోకర్‌పై చేయిచేసుకున్న ఎంపీ ఈటల

**మేడ్చల్ మల్కాజిగిరి, అక్షిత ప్రతినిధి :**

రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేయి చేసుకోవడం సంచలనంగా మారింది. జిల్లాలోని పోచారం మున్సిపాలిటీ ఏకశిల నగర్‌లో ఎంపీ పర్యటించారు. ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్ పేదల భూములు కబ్జా చేసి ఇబ్బందులు పెడుతున్నారని ఎంపీకి విన్నవించారు. ఈ నేపథ్యంలో పేదల భూములు కబ్జా చేయడంతో ఆగ్రహించిన రాజేందర్ స్థిరాస్తి వ్యాపారిపై దాడి చేశాడు. ఇదే సమయంలో ఎంపీ అనుచరులు, బాధితులు సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారిపై దాడికి పాల్పడ్డారు. కాగా, రద్దయిన ఏకశిల వెంచర్లో రియల్ బ్రోకర్స్ అమాయక ప్రజలకు ప్లాట్లు అమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ ఈటల బ్రోకర్లపై చేయి చేసుకున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# వచ్చేనెల 5వ తేదీన కుంభమేళాకు ప్రధాని మోదీ

**ఉత్తరప్రదేశ్, అక్షిత ప్రతినిధి :**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ మహాకుంభమేళాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా పాల్గొననున్నట్లు తెలిసింది. వచ్చే నెల అంటే ఫిబ్రవరి 5వ తేదీన ప్రధాని ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సైతం మహాకుంభ్‌ను సందర్శించే అవకాశం ఉందని తెలిసింది. ఫిబ్రవరి 10వ తేదీన రాష్ట్రపతి ముర్ము మహాకుంభమేళాకు వెళ్లనున్నట్లు సమాచారం. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సైతం ఈనెల 27న మహాకుంభమేళాకు హాజరుకానున్నట్లు తెలిసింది. త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించి గంగాపూజ నిర్వహించనున్నారు. అనంతరం అక్కడి అధికారులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఇక ఫిబ్రవరి 1వ తేదీన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ సైతం ప్రయాగ్‌రాజ్ వెళ్లనున్నారు. ప్రముఖుల పర్యటన నేపథ్యంలో అధికారులు నగరంలో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. కీలక కూడళ్లు, కార్యక్రమాల వేదికలపై నిఘా పెంచారు.

# పదేళ్లల్లో ఒక్కరేషన్ కార్డయినా ఇచ్చారా

### ఇస్తున్న మాపైన విమర్శలు చేయడం దారుణం

### ఇలాంటి వారుని ప్రజలు నమ్మొద్దన్న మంత్రి పొన్నం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పదేళ్ల కాలంలో ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ వాళ్లు ఇప్పుడు విమర్శలుచేయడం విడ్డూరంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ది జరుగుతుందని మంత్రి అన్నారు.గ్రామాల్లో గ్రామ సభలు, వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారని ఆయన తెలిపారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో దరఖాస్తులు పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు మంత్రి పొన్నం. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు .. వారు గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారాఅని ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ఆరోగ్య శ్రీ నీ 5-10 లక్షలకు పెంచుకున్నామని ఆయన తెలిపారు. రైతులకు 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చాం.. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశామని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి ఈనెల లోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయని, ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. గ్రామాల్లో నేటి నుండి గ్రామ సభలు జరుగుతుండడంతో ఎవరికైనా అర్హత ఉండి రేషన్ కార్డు , ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల ఉంటే అధికారులకు మీ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలి అని, కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల , ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వారికి కాంగ్రెస్ క్యాడర్ అండగా నిలబడాలన్నారు.

# కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

### 16కు చేరిన నక్సల్స్ మృతుల సంఖ్య

**ఛత్తీస్‌ఘఢ్, అక్షిత ప్రతినిధి :**

ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. కులారీ ఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య మంగళవారం ఉదయం కూడా ఎదురుకాల్పులు జరిగాయి. రెండు రోజులుగా కొనసాగుతున్న ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 16 మంది మావోలు హతమయ్యారు సోమవారం జరిగిన ఆపరేషన్‌లో.. ఇద్దరు మహిళా నక్సలైట్లు మృతిచెందగా, ఓ కోబ్రా జవాన్ గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే సోమవారం రాత్రి, మంగళవారం తెల్లవారుజామున .. మెయిన్‌పుర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 14 మంది మృతిచెందారు. దీంతో నక్సల్స్ మృతుల సంఖ్య 16కు చేరినట్లు పోలీసులు వెల్లడించారు. మృతుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ నేత జయరాం అలియాస్ చలపతి కూడా ఉన్నారు. అతడిపై కోటి రూపాయల నజరానా ఉన్నట్లు గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రకీచా తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన నక్సల్స్ మృతదేహాలను గుర్తిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర సరిహద్దుల్లో ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా జనవరి 19వ తేదీన కులరీఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ మొదలైందన్నారు. సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రదేశం నుంచి భారీ స్థాయిలో ఫైర్‌ఆర్మ్స్, అమ్యూనిషన్, ఐఈడీలు, సెల్ఫ్ లోడింగ్ రైఫిళ్లు రికవరీ చేసినట్లు చెప్పారు. ఇక ఇప్పటి వరకు ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో 40 మంది నక్స్ మృతిచెందారు. గత ఏడాది భద్రతా దళాలు వేర్వేరు ఘటనల్లో 219 మంది నక్సల్స్‌ను హతమార్చాయి.



# కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం

### రైతుల శాపనార్థాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది

### ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఇది రైతు రాజ్యం కాదని, రైతు వంచన రాజ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకే రోజు నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిదని మండిపడ్డారు. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదని, తోడేళ్లలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలే అని అన్నారు. రుణమాఫీ చేయనందుకే ఈ ఆత్మహత్యలని అన్నారు. రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయని చెప్పారు. వారి కన్నీళ్లే కపట సర్కార్‌ను కూల్చి వేస్తాయని ఎక్స్ వేదికగా కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ పార్టీ 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన కారణాలతోపాటు రాష్ట్రంలో ఏడాది నుంచి వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదిక తయారు చేస్తుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్నకారు, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందని వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం, రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపి, ఇస్తామన్న రూ.15 వేల రైతు భరోసాను కూడా ఎత్తగొట్టడం వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించే విషయంలో సరారు పూర్తిగా చేతులెత్తేయడంతోనే రైతులు తీవ్ర సంక్షోభంలో కురుకుపోతున్నాని ఆవేదన చెందారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్ర వ్యవసాయ రంగం పూర్తిగా చిన్నాభిన్నమైందని విమర్శించారు. రైతులు, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దికులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలనే సదుద్దేశంతోనే ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్టు కేటీఆర్ తెలిపారు. పదేండ్ల పాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. విస్తృత పర్యటనలు, అధ్యయనం తర్వాత పార్టీ తరఫున రూపొందించే ఈ నివేదిక ప్రభుత్వానికి అందజేసి రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతుల సమస్యలపై వారికి ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని పేర్కొన్నారు.

# నక్సలిజానికి గట్టి దెబ్బ తగిలింది

### నక్సల్స్ రహిత భారత్‌కు అడుగులు

### త్వరలోనే నక్సల్స్‌లేని భారత్ : అమిత్‌షా

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

చత్తీస్‌ఘడ్‌లోని గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మంగళవారం14 మంది నక్సలైట్లు మృతిచెందారు. ఆ మృతుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ నేత జయరాం అలియాస్ చలపతి కూడా ఉన్నారు. ఈ ఘటనపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ తగిలిందన్నారు. నక్సల్స్ రహిత భారత్ దిశగా కీలక అడుగు పడిందన్నారు. మన భద్రతా దళాలకు ఇది గొప్ప విజయమన్నారు. ఒడిశా-చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో.. సీఆర్పీఎఫ్, ఎస్ఓజీ ఒడివా, చత్తీస్‌ఘడ్ పోలీసులు 14 మంది నక్సల్స్‌ను జాయింట్ ఆపరేషన్ ద్వారా మట్టుబెట్టారని, నకల్స్ రహిత్ భారత్ లక్ష్యంగా భద్రతా దళాలు చేపట్టిన సంయుక్త ఆపరేషన్‌తో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నట్లు కేంద్ర మంత్రి షా పేర్కొన్నారు. సోమవారం జరిగిన ఆపరేషన్‌లో.. ఇద్దరు మహిళా నక్సలైట్లు మృతిచెందగా, ఓ కోబ్రా జవాన్ గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే సోమవారం రాత్రి, మంగళవారం తెల్లవారుజామున .. మెయిన్‌పుర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మృతిచెందారు. దీంతో నక్సల్స్ మృతుల సంఖ్య 14కు చేరినట్లు ఆయన చెప్పారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు జయరాం అలియస్ చలపతిపై కోటి రూపాయల నజరానా ఉన్నట్లు గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రకీచా తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన నక్సల్స్ మృతదేహాలను గుర్తిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర సరిహద్దుల్లో ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా జనవరి 19వ తేదీన కులరీఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ మొదలైందన్నారు. సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రదేశం నుంచి భారీ స్థాయిలో ఫైర్‌ఆర్మ్స్, అమ్యూనిషన్, ఐఈడీలు, సెల్ఫ్ లోడింగ్ రైఫిళ్లు రికవరీ చేసినట్లు చెప్పారు. చత్తీస్‌ఘడ్ సీఎం విష్ణు దేవ్ సాయి భద్రతా దళాలను ప్రశంసించారు. 2026 మార్చి నాటికి చత్తీస్‌ఘడ్ నుంచి నక్సలిజాన్ని తరిమివేయనున్నట్లు చెప్పారు. సైనికుల సాధించిన విజయం అద్భుతమని, వారి సాహసానికి సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఈ ఏడాది చత్తీస్‌ఘడ్‌లో 40 మంది నక్సల్స్ మృతిచెందారు. బీజాపూర్ జిల్లాలో జనవరి 16వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్ మృతిచెందిన విషయం తెలిసిందే. గత ఏడాది చత్తీస్‌ఘడ్‌లోని భద్రతా దళాలు వేర్వేరు ఘటనల్లో 219 మంది నక్సల్స్‌ను హతమార్చాయి.

# చిత్ర నిర్మాతల ఇళ్లపై ఐటి దాడులు

### దిల్ రాజు, మైత్రీ మూవీ మేకర్స్ ఇళ్లు కార్యాలయాల్లో సోదాలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్‌లో మరోమారు ఐటి సోదాలు కలకలం రేపాయి. ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. దీనితో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ కార్యాలయాలు, 'పుష్ప 2' చిత్రం నిర్మాత నవీన్ ఎర్నేని నివాసంలో సోదాలు జరుగుతున్నాయి. ఏకకాలంలో 8 చోట్ల 55 బృందాలతో తనిఖీలు చేపట్టారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో దిల్ రాజు ఇళ్లతో పాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి నివాసాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. దిల్ రాజు సతీమణి వైగారెడ్డిని కారులో తీసుకెళ్లారు. బ్యాంక్ లాకర్లను పరిశీలించి అనంతరం ఇంటికి తీసుకువచ్చారు. వ్యాపార భాగస్వాముల నివాసాల్లోనూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివిధ పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు. బ్యాంక్ లాకర్లు ఓపెన్ చేయడానికి ఆదాయపుపన్ను అధికారులు తనను తీసుకెళ్లినట్లు దిల్ రాజ్ భార్య తెలిపారు. 'ఉదయం నుంచి ఐటీ శాఖ అధికారులు సోదాలు చేస్తున్నారు. సినిమాలకు సంబంధించి తనిఖీలు చేస్తున్నారు. ఇవి సాధారణంగా జరిగే సోదాలు మాత్రమే. ఐటీ శాఖ అధికారులు బ్యాంకు వివరాలు కావాలని అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించాం' అని ఆమె తెలిపారు. హైదరాబాద్ లో తెల్లవారుజాము నుండి ఐటి అధికారులు దాడులు నిర్వహించారు. మొత్తం 200 మంది అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నట్టు సమాచారం. ఇటీవల సంక్రాంతికి విడుదలైన రెండు స్టార్ హీరోల సినిమాలు నిర్మించిన సినీ నిర్మాత నివాసంతో పాటు, ఆఫీసు, కుటుంబసభ్యుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రముఖ ఆ నిర్మాత సోదరుడు, కుమార్తె నివాసంలో కూడా ఐటీ సోదాలు చేస్తున్నారు. మరోవైపు గతేడాది చివర్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ అయి ఇండియా బిగ్గెస్ట్ హిట్ సాధించిన చిత్ర నిర్మాత ఆఫీసుల్లో కూడా తనిఖీలు చేస్తున్నారు. ఆ చిత్ర నిర్మాణ సంస్థల్లో కీలకమైన ముగ్గురు ఇళ్లలోను ఐటి అధికారులు ఈ తెల్లవారు జామున నుండి సోదాలు చేస్తున్నారు. చిత్ర నిర్మాణానికి చెందిన లావాదేవీలు, కలెక్షన్స్ తదితర వివరాలపై అరా తెస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ఇద్దరి నిర్మాతలతో పాటు టాలీవుడ్ కు చెందిన ప్రముఖ మ్యూజిక్ లేబుల్ కంపెనీకి చేసిన అధినేత ఇంట్లో అలాగే ఆఫీసులో రైడ్స్ జరుగుతున్నట్టు తెలుస్తోంది. సుమారు మూడు గంటల నుండి ఈ రైడ్స్ జరుగుతున్నట్టు సమాచారం.

# దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

### కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు

### తెలంగాణ ప్రభుత్వంతో యూనిలీవర్ ఒప్పందం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలీవర్ ముందుకు వచ్చింది. ఇక్కడ పామాయిల్ పెంపకం కారణంగా యూనిట్ పెట్టాలని దావోస్‌లో జరిగిన సమావేశంలో సిఎం రేవంత్ చేసిన సూచనలను అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు ,అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ దిగ్గజ సంస్థ తెలం గాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సదస్సులో భాగంగా దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం.. అక్కడ తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీలతో రేవంత్ బృందం సమావేశమైంది. రాష్ట్రానికి చెందిన పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించింది. మరోవైపు దావోస్‌లో పలు అంతర్జాతీయ సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ కానున్నారు.





# ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలు అమలు

**వరంగల్, అక్షిత బ్యూరో**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు ,కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ళు,ప్రజా పాలన సహాయ కేంద్రం,దరఖాస్తు స్వీకరణ కేంద్రం మన 25వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్ ఆధ్వర్యంలో 21 నుండి 24 వరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ గుడి దగ్గర లోని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, నాగుల రాజు కుమార్ నాగుల రాజు కుమార్ డి,ఈఈ దొడ్డిపాటి హరీకుమార్ ఏఈ సోహేల్ల్ ఖాన్ ఆర్ ఐ కుమార్ వార్డ్ ఆఫీసర్ డివిజన్ ప్రజలు పాల్గొని ఆహార భద్రత కార్డుల్లో కుటుంబ సభ్యుల చేర్పులు, మార్పులు జరగనున్నాయని. అర్హత కలిగిన కుటుంబాలకు ఈ నెల 21 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నారు.పాత రేషన్ కార్డులు యథాతథ%యా% కొత్త కార్డుల ప్రాథమిక జాబితా



జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చు దరఖాస్తుదారు పేరు, వయస్సు, లింగం, తండ్రి, పేరు, చిరునామా వివరాలతో సహా.. మొబైల్ నంబర్, అవసరమైన దరఖాస్తు ఫారమ్‌లో పూరించాలని అర్హత వివరాలు, జిల్లా, ప్రాంతం, కుటుంబ సభ్యుల సంఖ్య, కుటుంబం ఆహార భద్రతా కార్డ్ కోసం దరకాస్తుల స్వీకరణ తీసుకుంటామని డివిజన్ స్థానిక కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్ డివిజన్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి మస్తాన్, జన్ను శ్యామ్, చాగంటి శ్రీనివాస్,బిల్లా రమేష్,బండారి సదానందం,అశోక్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆర్పిలు పాల్గొన్నారు.

## గ్రామ సభలో పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

నేటి నుండి ప్రారంభమైన గ్రామ సభల కార్యక్రమంలో భాగంగా నగరంలో డివిజన్ల పరిధిలో జరుగుతున్న నిర్వహిస్తున్న గ్రామ సభలకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరువుతున్నారు. ఇందులో భాగంగా 22వ డివిజన్ లో నిర్వహించిన గ్రామ సభకు పోలీస్ కమిషనర్ పాల్గొని పోలీస్ బందోబస్తుతో పాటు సభ ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సభలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులతో పాటు వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, మట్టేవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి పాల్గొన్నారు.

### వృద్ధురాలి యోగ క్షేమాలను తెలుసుకున్న సిపి

వరంగల్ మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న గ్రామ సభకు హాజరైన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజల విజ్ఞప్తులు స్వీకరించన అనంతరం తిరిగి వెళ్లే క్రమంలో ఎదురైన వృద్ధురాలి సిపి యోగ క్షేమాలు అడిగి తెలుసుకోవడంతో తనకు పించన్ రావడం లేదని సిపి ముందు వాపోవడంతో స్పందించిన సిపి సంబంధిత అధికారుల దృష్టికి వృద్ధురాలి సమస్యను తీసుక వెళ్ళారు.

## ప్రజా పాలన వార్డు సభలు ద్వారా మురికి వాడల సమస్యలకు శాశ్వత పరిష్కారం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ ఇన్నర్ వీల్ క్లబ్ లో ప్రజా పాలన వార్డ్ సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డా ,అశ్విని తానాజీ వాకడే విచ్చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో ఉన్నటువంటి లబ్ధిదారులైన దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారు ఇండ్లు రేషన్ కార్డులు నివేషణ స్థలాలు కోసం దరఖాస్తు చేసుకోవాలని గతంలో దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందని వారు మరల దరఖాస్తు చేసుకున్నట్లయితే వారి దరఖాస్తులు పరిశీలించి గ్రామ సభ ద్వారా వాటిని ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక 22 వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజ్ కుమార్ స్వామి మాట్లాడుతూ డివిజన్లో ఉన్నటువంటి పోచం మైదాన్ బ్యాంక్ కాలనీ తుమ్మలకుంట స్నేహ నగర్,రామకృష్ణ కాలని,బృందావన కాలని సికేఎం రోడ్, సుర్జీర్ సింగ్ నగర్ కాలనీ ప్రజలు లబ్ధి పొందేందుకు వార్డ్ సభలు ఎంతగానో ఉపయోగపడతాయని పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమం లో ఉప కమిషనర్ కృష్ణారెడ్డి వార్డ్ ప్రత్యేక అధికారి డివిజన్ దరఖాస్తు తదితరులు పాల్గొన్నారు.

## చలికి గురికాకుండా జాగ్రత్త పడాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు బస్తీ దావకాన గిరి ప్రసాద్ నగర్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రంగసాయిపేట ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేటలో పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు ముక్కు కారడము, అస్తమ, శ్వాస కోస వ్యాధులు, హార్ట్ ఎటాక్స్ ,చర్మ సంబంధిత వ్యాధులు మొదలగునవి ఎక్కువగా వచ్చే అవకాశము ఉంటుందని. కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలకు, వృద్ధులకు షెటర్స్, గ్లౌజెస్ ,దుప్పట్లు నిండుగా కప్పుకొని చలికి గురి కాకుండా ఉండాలని కోరినారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. మహిళా ఆరోగ్య క్లినిక్లు, ఆరోగ్య



కేంద్రాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేటలో సూపర్డెంట్ డాక్టర్ రామ్మూర్తి మరియు సిబ్బందితో సమీక్షించి ప్రజలకు అందించవలసిన సేవల గురించి హాస్పిటల్లో సిబ్బంది విధుల గురించి చర్చించి తగిన సేవలు సమయానుకూలంగా అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్మూర్తి సూపర్డెంట్ వర్ధన్నపేట ,డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్ ,ఏరియా హాస్పిటల్ వైద్యాధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు , డెమో అనిల్ కుమార్, ఏరియా హాస్పిటల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాతల పై కాంగ్రెస్ సర్కార్ కు చిత్తశుద్ధి లేదు...!



**జనగామ/ బచ్చన్నపేట కొన్నె/ అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్న పేట మండలం కొన్నె గ్రామంలో మంగళవారం కొడురు పాండరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వాటర్ క్యాన్ ల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా... జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా పేదలకు వాటర్ క్యాన్ లు పంపిణి చేశారు. గ్రామంలో శివకుమార్ ఎంతో కొంత సేవ చేయాలనీ కుటుంబం తరుపున ఇప్పటి వరకు రాజకీయాలకు అతీతంగా మంచి కార్యక్రమాలు చేస్తున్నారు. భవిష్యత్ లో ఈ విధంగా సహాయ సహకారాలు పార్టీలకు అతీతంగా అందించాలని మనస్పూర్తిగా పేర్కొన్నారు. అనంతరం వాటర్ క్యాన్లు పంపిణీ చేయడం చాలా అభినందనీయమని ఎమ్మెల్యే పల్లా తెలిపారు.అనంతరం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల తరువాత యువత కోసం కొన్నె గ్రామంలో ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయించాను... విద్యకు సంబందించిన అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నా..హాస్పిటల్ లో ఉచిత వైద్యసేవలు అందిస్తున్నా..కొన్నె చెరువును చూస్తే భాద అనిపించింది..గత ప్రభుత్వంలో వందల ఎకరాలకు సాగునీరు ఇచ్చే పరిస్థితి ఉండేది..ఇప్పుడు చెరువులో నీళ్లు లేని పరిస్థితి ఏర్పడింది.ఇలా ఎందుకు జరుగుతుందని ఒక్కసారి అందరూ ఆలోచించాలి.

## లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ...!

### శామీర్పేట్ గ్రామ సభలో కలెక్టర్ స్పష్టీకరణ...!!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.మంగళవారం, జనగామ మండలంలోని శామీర్పేట్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజాపాలన గ్రామ సభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా,



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ల వంటి నాలుగు సంక్షేమ



పథకాలను అమలు చేయనున్న నేపథ్యంలో ప్రజాపాలన గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హులకు ఈ పథకాల కింద సహాయం అందించాలనేది ప్రభుత్వ యొక్క ఉద్దేశ్యమని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రజా పాలనలో భాగంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు



సంవత్సరానికి రూ.12,000/- (పన్నెండు వేల రూపాయలు మాత్రమే) అందించడం జరుగుతుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, ఈ మేరకు ఇంకా మిగిలిపోయిన అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వారిని కూడా ఈ పథకంలో చేర్చడం జరుగుతుందని వివరించారు.వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమమే ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అంశంగా రైతు భరోసా పథకం కింద పంట పెట్టుబడి సహాయాన్ని ప్రతి సంవత్సరం ఎకరాకు రూ.12,000కు పెంచడం జరిగిందని, వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయాన్ని అందించేందుకు నిర్ణయించిందని, వ్యవసాయ యోగ్యం కాని భూములకు ఈ సహాయం వర్తించదని, అర్హులైన రైతులందరూ ఈ పంట పెట్టుబడి సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కొత్త ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డులు) కింద ప్రభుత్వం దగ్గరున్న వివరాల ఆధారంగా రేషన్ కార్డు లేని నిరుపేదలను గుర్తించి, అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని, మీ-సేవా ద్వారా రేషన్ కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులు గ్రామ సభల ద్వారా ఆమోదించుకొని, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడం జరుగుతుందని, ఇంతేకాకుండా, ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలచుకుంటే, వాటిని కూడా స్వీకరించి, పరిశీలన చేయడం జరుగుతుందని, అదే విధంగా గ్రామ సభలకు హాజరుకాలేని వారు మండల కేంద్రంలో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తులు ఇవ్వవచ్చని, వీటిని కూడా పరిశీలించి, అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని వెల్లడించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గత గ్రామ సభలో ఇళ్లు లేని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగిందని, ఈ క్షేత్ర పరిశీలనలో ఇంటి స్థితిగతులను, ఇప్పుడు నివసిస్తున్న ఇంటి కప్పు వివరాలు, ఇల్లు నిర్మించుకోవడానికి కావల్సిన స్థలాన్ని పరిశీలించి, చిత్రాలు కూడా తీసుకోవడం జరిగిందని, ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజు యాదవ్, ఎంపిడిఓ సంపత్ కుమార్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ జాగిలానికి చిక్కిన గంజాయి బ్యాగ్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

కాజీపేట రైల్వే స్టేషన్ లో రహస్య ప్రదేశం రవాణా కు సిద్ధంగా వున్నటీ నాలుగు కిలోల గంజాయి బ్యాగ్ ను మంగళవారం పోలీస్ జాగిలానికి చిక్కింది. వివరాల్లోకి వెళితే కాజీపేట రైల్వే స్టేషన్ నుండి పెద్ద మొత్తంలో గంజాయిని తరలిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం కు ఈ రోజు ఉదయం అందిన సమాచారంతో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు పోలీస్ జాగిలాలతో కాజీపేట రైల్వే స్టేషన్లో ప్రయాణికులతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేయగా ఫ్లాట్ ఫారం 1 చివర వరంగల్ వైపులో ప్రయాణికులు కూర్చుండే బల్ల రహస్యం భద్రపర్చిన బ్యాగ్ వద్ద పోలీస్ జాగిలం అరవడంతో అప్రమత్తమైన పోలీసులు బ్యాగ్ ను తెరిచి చూడగా అందులో నాలుగు కిలోల గంజాయిని గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం అందించడం జరిగింది.ఈ తనిఖీల్లో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్. ఐ శివకేశవులు,ఆర్. ఎస్. ఐ లు పూర్ణ, మనోజ్, నాగరాజుతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తకు ఎమ్మెల్యే పల్లా పరామర్శ...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్న పేట మండలం ఇటుకాల పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త జేరిపోతుల అంజయ్య తల్లి జేరిపోతుల బలసిద్దవ్వ... అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం అక్కడికి చేరుకొని బలసిద్దవ్వ మృతదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, బి చంద్రారెడ్డి, బి కృష్ణంరాజు, మునిని రాజు, వేముల విద్యాసాగర్, సి పాల్ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్న పేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కళ్ళ నవీన రవి తండ్రి కళ్ళ రామయ్య... అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం అక్కడికి చేరుకొని పార్ధివదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం రవితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, జిల్లా మాజీ రైతుబంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, బి చంద్ర రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రిపోర్టర్ శ్రీకాంత్ యాదవ్ జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి :**

నిజం చెపుతాం రిపోర్టర్ శ్రీకాంత్ యాదవ్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ , రాష్ట్ర పార్టీ నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో మంగళ వారం రోజున ఆయన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ శాలువాను కప్పి పుష్ప గుచ్ఛం ఇచ్చి,కేక్ కట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు, శ్రీకాంత్ యాదవ్, రవి కుమార్, మల్లేష్ గౌడ్, గడ్డం శ్రీను, రాజు, సాయి నందన,శ్రీశైలం, నవీన్ గౌడ్, చింతకింది సత్యనారాయణ గౌడ్, కొండకల శ్రీనివాస్ గౌడ్, సురేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# ప్రపంచ కార్మికవర్గ శ్వాస కామ్రేడ్ లెనిన్

ఓల్గా నది సమీపంలోని సింబిర్క్స్ పట్టణంలో 1870 ఏప్రిల్ 22న జన్మించిన లెనిన్ 54 ఏళ్ళ మాత్రమే జీవించి 1924 జనవరి 21న అస్తమించాడు. అతి తక్కువ జీవిత కాలంలో ఆయన చేసిన కృషి ప్రపంచ పీడితుల విముక్తి మార్గానికి నిత్య సూర్యోదయంగా, కష్టజీవుల ఉద్యమాలకు ఉఛ్వాస నిఛ్వాసాలుగా వెలుగొందుతుంది. విప్లవోద్యమానికి ఎదురైన ప్రతి క్లిష్ట సమయంలో సరైన మార్గాన్ని చూపిన గొప్ప అన్వేషి కామ్రేడ్ లెనిన్. మానవాళి సకల కష్టాలకు, కన్నీళ్ళకు మూలమైన పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఒకవైపు పోరాడుతూనే, మరోవైపు విప్లవ పార్టీ నిర్మాణం కోసం అంతర్గత విరోధులతో ఏక కాలంలో పోరాడి విజయం సాధించిన నిజమైన సవ్యసాచి లెనిన్. దోపిడిదారుల పాలనా తీరును, వారు అనుభవిస్తున్న భోగభాగ్యాల మూలాలను కారల్‌మార్క్స్ శాస్త్రీయంగా సిద్ధాంతీకరిస్తే, దోపిడిదారుల పెట్టుబడి రాజ్యాంగ యంత్రాంగం అండతో తిమింగలం లాగా మారిన సామ్రాజ్యవాదాన్ని, మత వ్యవస్థలను ఎదిరించి సోషలిజాన్ని సాధించాడు.



కార్మికుల చైతన్యాన్ని తక్కువ చేసి మాట్లాడేవారికి, ఆర్థిక పోరాటాలే కీలకమని భావించేవారికి, పరిస్థితుల సాకుతో పనులు వాయిదా వేసేవారికి, చిన్న విజయాలను చూసి గర్విష్టులుగా మారే వారికి, మార్క్సిజానికి వక్రభాష్యాలు చెబుతూ కార్యకర్తల్లో గందరగోళాలు సృష్టించే స్వపక్ష ద్రోహులకు, పార్టీ నిర్మాణ సూత్రాలను ధిక్కరిస్తూ పార్టీ కంటే అతీతులమని భావించే అహంకారులకు ఆయన ఆచరణ ద్వారా, రచనల ద్వారా చెంప చెళ్లుమనిపించాడు. కమ్యూనిస్టులు ప్రజల మధ్య ఏమి చేయాలో, ఎలా చేయాలో నేర్పిన గొప్ప మార్గదర్శి లెనిన్.లెనిన్ అసలు పేరు వ్లదిమీర్ ఇల్యిచ్ ఉల్యనోవ్. తండ్రి ఉపాధ్యాయుడు, తల్లి గృహిణి, విద్యావంతురాలు. వీరి అరుగురు పిల్లల్లో లెనిన్ మూడవ సంతానం. తల్లి నుండి పుస్తకాలను అధ్యయనం చేయడం, అన్న నుండి ప్రజల కోసం పని చేయడం బాల్యంలోనే నేర్చుకున్నాడు. అన్న అలెక్సాండ్ర్ ద్వారా మొట్టమొదటిసారి మార్క్సిస్టు సాహిత్యానికి పరిచయం అయ్యాడు. లెనిన్‌కు 16 సంవత్సరాల వయసులో తండ్రి హఠాత్తుగా చనిపోగా, ఆ మరుసటి సంవత్సరం అన్న అలెక్సాండ్ర్‌ను జార్ చక్రవర్తి ప్రభుత్వం ఉరితీసింది. ఆహ్లాదంగా సాగుతున్న లెనిన్ జీవితంలో ఈ మరణాలు అల్లకల్లోలాలను సృష్టించాయి. కజాన్ యూనివర్సిటీలో లా విద్యార్థిగా చేరాడు. అక్కడున్న అభ్యుదయ విద్యార్థులతో కలిసి రహస్య సమావేశాల్లో పాల్గొన్నాడు. ప్రభుత్వ నియంతృత్వ చర్యలను ప్రతిఘటించడంతో యూనివర్సిటీ బహిష్కరణతోపాటు అరెస్టు అయ్యాడు. జైలు నుండి విడుదల చేసిన ప్రభుత్వం సంవత్సరం రోజులు ఒక మారుమూల గ్రామంలో ప్రవాసీగా నిర్బంధించింది. దీనికి ఆయన బెంబేలెత్తలేదు, సమయాన్ని వృధా చేయలేదు. "నా జీవితంలో ఆ సంవత్సరం చదివినంతగా ఎప్పుడూ చదవలేదు" అని ఆయన ఆ తర్వాత రాసుకున్నాడు. చిన్న చిన్న ఆటంకాలనే పెద్దవిగా చూపి పార్టీ పనులు వాయిదా వేసేవారు లెనిన్ చేసిన ఈ కృషిని గమనంలో ఉంచుకోవాలి.మార్క్స్, ఎంగెల్స్ రచించిన అనేక గ్రంథాలను చదవడంతో పాటు, "కమ్యూనిస్టు ప్రణాళిక"ను రష్యా భాషలోకి అనువదించాడు. ఈ క్రమంలో తన అన్న అనుసరించిన నర్పోద్నిక్కుల మార్గం సరైంది కాదని, దీనివల్ల కార్మికుల, ప్రజల బాధలు తీరవని నిర్ధారణకు వచ్చాడు. మధ్యలో ఆగిపోయిన యూనివర్సిటీ కోర్సును పద్దెనిమిది నెలల్లో పూర్తి చేసి న్యాయవాదిగా ప్రాక్టీసు ప్రారంభించాడు. అది ఎక్కువ కాలం కొనసాగలేదు. తన విప్లవ కార్యాచరణను నాటి రష్యా రాజధాని సెంట్ పీటర్స్‌బర్గ్‌లో కొనసాగించేందుకు 1893లో అక్కడకు వెళ్లాడు. అక్కడ జరుగుతున్న కార్మికుల పోరాటాల్లో పాల్గొంటూ, నాయకులతో పరిచయాలు పెంచుకుని కార్మిక వర్గానికి విప్లవ రాజకీయ పార్టీ అవసరమని వారి ముందు ప్రతిపాదన పెట్టాడు. ఈ ప్రతిపాదనకు నర్పోద్నిక్కులు అడ్డుతగిలారు. పీటర్స్‌బర్గ్ వెళ్లిన సంవత్సరానికే (1894లో) "ప్రజల మిత్రులు ఎవరు? వాళ్ళు సోషల్ డెమోక్రాట్లతో ఎలా పోరాడతారు?" అనే పుస్తకాన్ని రాశాడు. కొత్త రంగాల్లోకి, ప్రాంతాల్లోకి వెళ్లి పని చేయాలంటే నాకు అక్కడ ఎవరూ పరిచయం లేరని వాదించేవారు యువ కార్యకర్తగా లెనిన్ చేసిన ఈ కృషి సదా గుర్తించుకోవాలి.మార్క్సిజం సారాన్ని కార్మికులకు ముఖ్యంగా చురుకుగా వున్న కార్మికులకు సులభంగా, క్లుప్తంగా చర్చల ద్వారా, సంఘటనల ద్వారా వివరించడం కోసం స్టడీ సర్కిళ్లు నిర్వహించాడు. ఈ క్రమంలోనే కృపస్కయా అనే కార్మిక నాయకురాలితో పరిచయమై ఆ తర్వాత పెళ్లి చేసుకున్నాడు. మార్క్సిజాన్ని, కార్మికవర్గ సమస్యలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడానికి కరపత్రాలు, పుస్తకాలను మార్గాలుగా ఎంచుకున్నాడు. 'కార్మికవర్గ విముక్తి పోరాట సమితి' పేరుతో ఒక రాజకీయ సంస్థను ఏర్పాటు చేశాడు. ఈ కమిటీ ఆధ్వర్యంలో పీటర్స్‌బర్గ్ లో 30 వేల మంది జౌళి కార్మికులు 1896లో చరిత్ర ప్రసిద్ధికెక్కిన సమ్మె చేశారు. 'కార్మికుల లక్ష్యం' అనే పేరుతో వార్తా పత్రిక నడుపుతున్నాడని లెనిన్‌ను అరెస్టు చేసి 14 నెలలు ఒంటరిగా నిర్బంధించారు. మానసిక స్థైర్యాన్ని దెబ్బ తీయాలని శత్రువులు భావించగా అందుకు భిన్నంగా రాటుదేలిన విప్లవకారుడిగా తయారయ్యాడు. రష్యా ప్రభుత్వం లెనిన్‌ను వెంటాడటం తీవ్రం చేసి 1897లో మరలా అరెస్టు చేసి మూడు సంవత్సరాలు సైబీరియా ప్రవాసం (మన దేశంలో అండమాన్ జైలు లాంటిది) శిక్ష వేశారు. అది ఒక మారు మూల గ్రామం. అందుబాటులో వున్న పరిమిత అవకాశాలతోనే ముప్పైకి పైగా రచనలు చేశాడు. ఇందులో ప్రఖ్యాతమైన 'రష్యన్ సోషల్ డెమోక్రాట్లు-కర్తవ్యాలు' ఒకటి. అలాగే 'రష్యాలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి' గ్రంథం మార్క్స్ రాసిన 'పెట్టుబడి' గ్రంథానికి కొనసాగింపుగా నిలిచింది. ఈ కాలంలో జరిగిన సమ్మెల వల్ల కార్మికులకు కొంత వేతనాలు పెరగడంతో కార్మిక నాయకుల్లో ఆర్థికవాదం పెరిగింది. దీని ప్రమాదాన్ని లెనిన్ వేగంగా గుర్తించి కార్మికుల్లో వర్గ చైతన్యం పెంచడానికి కార్మిక పత్రిక ఉండాలని, అందుకు పార్టీని సన్నద్ధం చేశాడు. పోలీసు నిర్బంధం వల్ల విదేశాల నుండి ఈ పత్రికను నడపాలని నిర్ణయించాడు. అందుకు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేశాడు. లెనిన్‌ను విప్లవ కృషిని పసిగట్టిన రష్యా ప్రభుత్వం ఆయనను హత్య చేయడానికి ప్రణాళిక వేసింది. ఈ స్థితిలో లెనిన్‌ను జర్మనీకి పంపి కాపాడుకోవాలని పార్టీ నిర్ణయించడంతో ఐదు సంవత్సరాలు రహస్య జీవితం గడిపాడు. ఈ సమయంలోనే 'ఇస్క్రా' పత్రికను ప్రచురించి, కార్మిక పత్రికను 'ఆందోళనకారుడుగా, గొప్ప ప్రచారకుడుగా, నిర్మాణ దక్షుడుగా' తీర్చిదిద్దాడు.1902లో ఆయన రాసిన 'ఏం చేయాలి?' పుస్తకంలో "విప్లవ సిద్ధాంతం లేకుండా విప్లవ ఉద్యమం ఉండదు.. విప్లవ పార్టీ లేకుండా విప్లవాన్ని నడపడం సాధ్యం కాదని" లెనిన్ నిర్ధారించాడు. బూర్జువా సమాజంలో బూర్జువా భావజాలంగానీ, కార్మికవర్గ భావజాలంగానీ ఏదో ఒకటి మాత్రమే ఉంటుందని మధ్యే మార్గం అనేది వుండజాలదని చెప్పాడు.

# పోలీస్ పహారా మధ్య గ్రామసభలు

## ప్రజా వ్యతిరేకతకు ఇదే నిదర్శనం

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రజాపాలన కాదు, మీది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. మీ సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా అర్థమైందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామ సభల సాక్షిగా మీ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందని అన్నారు. ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నదని హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో, మంత్రులందరూ పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటే ప్రజలను ఎవరు పట్టించుకోవాలని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణమని అన్నారు. పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు. అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా? అని నిలదీశారు.ఎన్నికల ముందు హామీలిస్తం.. అధికారంలోకి వచ్చాక ఎగ్గొడుతం అన్నట్లుగా వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు.. అర్హులైన అందరికీ ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తే ప్రజలు తిరగబడకుండా ఏం చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారిందని.. ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.మీరు నిర్వహిస్తున్న గ్రామ సభలు దగా.. ఆరు గ్యారెంటీలు అమలు దగా.. రుణమాఫీ చేయడం దగా.. పంట బోనస్ ఇవ్వడం దగా.. రైతు భరోసా అమలు దగా.. రేషన్ కార్డుల జారీ దగా.. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక దగా అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఏడాది కాలంలో మీరు చేసిన దగాను ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. మీరు చేసిన మోసాన్ని, నయవంచనను ప్రజలు తెలుసుకున్నారని తెలిపారు. ప్రశ్నించే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, అరెస్టులు చేసి నోళు మూయిస్తున్నారని ధ్వజమెత్తారు. నేడు యావత్ తెలంగాణ ఏకమై మీ దుర్మార్గ పాలనను నిలదీస్తున్నదని.. అడుగడుగునా ప్రశ్నిస్తున్నదని అన్నారు. మరి ఇప్పుడు వారిపై ఎన్ని కేసులు పెడతరు.. ఎంత మందిని అరెస్టులు చేస్తరని నిలదీశారు. మీ రాక్షస పాలనలో విసిగి, వేసారిపోయిన తెలంగాణ ప్రజలు ఉప్పెనగా ఉద్యమించక ముందే కళ్లు తెరవండని హితవు పలికారు. ప్రతిపక్షాల మీద బురదజల్లడం మాని పరిపాలన మీద దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కంటికి రెప్పలా కాపాడుకుంటా... కష్టమొస్తే అండగా ఉంటా...

## రాజకీయాలకు అతీతంగా ఉచితంగా వైద్యం అందిస్తున్నా...

## చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్యంపై ఆరా...

## మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఆదేశాలు...

## జనగామ ఎమ్మెల్యే డాక్టర్.పల్లా రాజేశ్వర్ రెడ్డి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





జనగామ నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా... కష్టమొస్తే అండగా ఉంటాను... ఎన్నికల్లో ఇచ్చిన మాటప్రకారం... రాజకీయాలకు అతీతంగా... ఉచితంగా వైద్యం అందిస్తున్నాను... ఎవరూ అధైర్య పడొద్దని... జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ ఘట్ కేసర్ లోని తమ నీలిమ హాస్పిటల్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ నియోజక వర్గ ప్రజలను ఆప్యాయంగా పలకరించి... ఆరోగ్యం మంచిగా ఉందా... అంటూ వారి బాగోగులు అడిగి తెలుసు కున్నారు... అక్కడి వైద్యులతో మాట్లాడి... వారి క్షేమాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోని మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసు కోవాలని వైద్యులను ఆదేశించారు. ఆరోగ్యం పై ఆరా తీసి, బాధిత కుటుంబాలకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కాగా సొంత ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్న ఆయన సేవలను చూసి దేవుడు లాగా మా అందరిని కాపాడుతున్నాడు. తాను ఎల్లప్పుడు చల్లగా ఉండాలని జనగామ నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు. వీరితో జనగామ జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, నీలిమ ఆస్పత్రి డాక్టర్ నీలిమ, వైద్య సిబ్బంది నియోజకవర్గ ప్రజలు తదితరులు ఉన్నారు.

# అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తాం

## తహశీల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్

**చేర్యాల జనవరి 21 అక్షిత ప్రతినిధి:**




అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని చేర్యాల తహశీల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్ అన్నారు. ప్రజాపాలనలో భాగంగా మంగళవారం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సభకు తహసిల్దార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామంలో తొమ్మిది వందల మందికి రైతు రుణమాఫీ కింద రూ.7 కోట్ల 50 లక్షల రూపాయలు రుణమాఫీ,117 మందికి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 77 మందికి వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందిస్తామని గ్రామ ప్రజలకు ఎమ్మార్వో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శివాజీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్, ఏఈఓ పూజ, చేర్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము రవి, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడు, కాంగ్రెస్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, కాంగ్రెస్ నాయకులు భూమని బాలరాజు, మాజీ సర్పంచ్ వెలగల రఘువీర్, రణం శ్రీకాంత్, అనుముల రాజశేఖర్, మెంటే ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎస్సై నిరేష్ మరియు వార్డు ఆఫీసర్లు అంగన్వాడి టీచర్లు, తదితర నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# 13 ఏళ్ల తర్వాత దేశవాళి టోర్నీల్లోకి కోహ్లీ

**అక్షిత ప్రతినిధి :**

టీమ్ఇండియా రన్నింగ్ మెషిన్ విరాట్ కోహ్లీ 13 ఏళ్ల తర్వాత రంజీ ట్రోఫీలో బరిలో దిగనున్నాడు. గతకొంతకాలంగా ఫామ్? లేమితో సతమతమవుతున్న ఈ స్టార్ క్రికెటర్?, తన పెర్ఫామెన్స్?ను మెరుగుపరుచుకునేందుకు సిద్ధమయ్యాడు. 2012లో చివరగా రంజీ మ్యాచ్ ఆడాడు. మళ్లీ ఇన్నేళ్లకు ఇప్పుడు ఈ ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీలో ఆడనున్నాడు. ఇక జనవరి 30 నుంచి రైల్వేస్‌తో జరగనున్న చివరి లీగ్ మ్యాచ్‌లో దిల్లీ తరఫున బరిలోకి దిగనున్నాడు. అంతకుముందు జనవరి 23 నుంచి దిల్లీ, సౌరాష్ట్ర మ్యాచ్ మొదలవనుంది. అయితే మెడనొప్పి కారణంగా విరాట్ ఈ మ్యాచ్ ఆడట్లేదు. కానీ రైల్వేస్‌తో మ్యాచ్‌కు మాత్రం అందుబాటులో ఉంటానంటూ దిల్లీ క్రికెట్ అసోసియేషన్‌కు సమాచారం అందించాడు. దిల్లీ టీమ్ హెడ్ కోచ్ శరణ్‌దీప్ సింగ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. మరోవైపు అంతర్జాతీయ మ్యాచ్‌లు లేని టైమ్?లో అందుబాటులో ఉంటే ప్లేయర్లు తప్పకుండా దేశవాళీ లీగ్‌ల్లో ఆడాలని ఇటీవల బీసీసీఐ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో స్టార్ క్రికెటర్లకు మినహాయింపులు ఉండవని పేర్కొంది. దీంతో రోహిత్ శర్మతో పాటు రవీంద్ర జడేజా, రిషబ్ పంత్, శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ లాంటి ఆటగాళ్లు రంజీ ట్రోఫీలో ఆడనున్నారు. గతేడాది 10 టెస్టుల్లో విరాట్ కోహ్లీ 24.52 సగటుతో కేవలం 417 పరుగులు మాత్రమే చేశాడు. అందులో ఒక శతకం, ఒక హాఫ్ సెంచరీ ఉంది. ఓవరాల్ గా అన్ని ఫార్మాట్లలో కలిపి గతేడాది 32 ఇన్నింగ్స్ ల్లో 21.83 సగటుతో కేవలం 655 పరుగులు మాత్రమే చేసి విఫలమయ్యాడు. మరోవైపు, పేలవ ఫామ్?తో ఇబ్బందిపడుతున్న కోహ్లీకి భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ మద్దతుగా నిలిచాడు. కోహ్లీ మంచి ఫిట్?నెస్?తో ఉన్నాడని, అతడు మరికొన్నేళ్లు క్రికెట్ ఆడొచ్చని అభిప్రాయపడ్డాడు. "నేను ఇప్పటికీ కోహ్లీకి మద్దతు ఇస్తున్నాను. 36 ఏళ్ల వయసులో కూడా అతను ఎప్పటిలాగే ఫిట్?గా ఉన్నాడు. అతని ఫిట్?నెస్ స్థాయిలు అద్భుతంగా ఉన్నాయి." అని బంగర్ అన్నాడు.

# నా కుమారుడికి అన్యాయం చేస్తున్నారు

## సంజూ శాంసన్ తండ్రి ఆగ్రహం

**అక్షిత ప్రతినిధి :**



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఎంపిక చేసిన జట్టులో టీమ్ఇండియా వికెట్ కీపర్ సంజూ శాంసన్?కు చోటు కల్పించకపోవడం క్రికెట్ ప్రియుల్ని ఆశ్చర్యానికి గురి చేసింది. వైట్?బాల్ క్రికెట్?లో సంజు రీసెంట్ ఫామ్ చూస్తే, అతడిని కచ్చితంగా ఎంపిక చేస్తారనే అంతా భావించారు. కానీ అతడిని సెలెక్ట్ చేయకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో కేరళ క్రికెట్ సంఘంపై సంజూ శాంసన్ తండ్రి శాంసన్ విశ్వనాథ్ తీవ్ర ఆరోపణలు చేశారు. విజయ్ హజారే టోర్నీలో ఆడదని సంజూ శాంసన్ శిక్షణా శిబిరం ప్రారంభానికి ముందే తెలియజేశాడని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో కేసీఏపై శాంసన్ విశ్వనాథ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "శిక్షణా శిబిరంలో పాల్గొనని ఇతర ఆటగాళ్లు విజయ్ హజారేలో ఎలా ఆడారు. వాళ్లెవరో నాకు తెలుసు. దానికి కేసీఏ దగ్గర సమాధానం ఉందా?. సంజు కంటే ముందు నా పెద్ద కొడుకు సాలీ కేరళ తరఫున ఆడాడు. అండర్-19 జట్టు తరఫున సెంచరీ చేశాడు. ఆ తర్వాత రంజీ క్యాంప్?కు హాజరైన అతడు మంచి పెర్ఫామెన్స్ ఇచ్చాడు. కానీ అతనికి రంజీ ట్రోఫీ జట్టులో చోటు దక్కలేదు. ఆ తర్వాత కేరళ అండర్-25 జట్టులోకి వచ్చినా అవకాశాలు ఇవ్వలేదు." అని శాంసన్ విశ్వనాథ్ వ్యాఖ్యానించారు. కేరళ క్రికెట్ అసోసియేషన్?లో కొంతమందికి తన కుమారుడు శాంసన్ మీద వ్యతిరేకత ఉందని ఆరోపించారు విశ్వనాథ్. "సంజు కంటే ముందే భారత జట్టుకు ఆడాల్సిన నా పెద్ద కొడుకుకి అవకాశం దక్కలేదు. కేసీఏలో ఉన్న కొద్ది మంది వ్యక్తులు నా కుమారుడికి వ్యతిరేకంగా పనిచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒకసారి రంజీ మ్యాచ్?లో సంజు రెండు మోకాళ్లకు గాయాలయ్యాయి. అప్పుడు విశ్రాంతి కోసం సెలవు అడగడానికి అప్పటి కేసీఏ అధ్యక్షుడి టీసీ మాథ్యూ వద్దకు వెళ్లాను. అతడితో చాలా గౌరవంగా మాట్లాడాను. కానీ నాతో అతడు వాగ్వాదానికి దిగారు. నాతో చాలా దారుణంగా మాట్లాడారు." అని ఓ ఇంటర్వ్యూలో శాంసన్ విశ్వనాథ్ ఆరోపించారు. "పిల్లలు ఏం పొరపాటు చేశారో నాకు తెలియదు. ఏదైనా తప్పు చేసి ఉంటే నాకు ఫోన్ చేస్తే సమాధానం చెప్పేవాడిని. మేం ఎప్పుడూ కేసీఏకు వ్యతిరేకంగా లేము. కేసీఏలోని కొందరికే మాతో సమస్య. వారికి నమస్కారం పెట్టకపోయినా ఇబ్బందే. తాను మాట్లాడేది జయేశ్ జార్జ్ (కేసీఏ అధ్యక్షుడు), వినోద్ కుమార్ (బోర్డు కార్యదర్శి) గురించి కాదు. చిన్న చిన్న విషయాలకు ప్రతిదాన్ని విషంగా మార్చే కొంతమంది చిన్న వ్యక్తులు ఉన్నారు. నాకు కావలసిందల్లా సంజు ఆడటానికి న్యాయమైన అవకాశం. ఏదైనా తప్పు జరిగితే మేము చర్చకు సిద్ధంగా ఉన్నాం. దాన్ని సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నాం" అని శాంసన్ విశ్వనాథ్ పేర్కొన్నారు. మరోవైపు సంజు రీసెంట్?గా విజయ్ హజారే ట్రోఫీ ఆడకపోవడం వల్లే, జట్టు నుంచి తప్పించారనే వాదనలు వినిపిస్తున్నాయి. టీమ్?ఇండియాకు ఆడాలనుకునే ప్లేయర్స్ దేశవాళీ టోర్నీల్లో కచ్చితంగా ఆడాలి. కానీ సంజూ శాంసన్ మాత్రం విజయ్ హజారే ట్రోఫీలో ఆడలేదు. ఈ కారణంగానే అతడిని ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేయకపోయినట్లు ప్రచారం సాగుతోంది.

# షమి ఫిట్‌గా ఉన్నందుకు ఆనందంగా ఉంది

## భారత మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ

**అక్షిత ప్రతినిధి :**

చాలాకాలం తర్వాత టీమిండియా సీనియర్ ఫాస్ట్‌బౌలర్ మహమ్మద్ షమీ మళ్లీ భారత జెర్సీలో కనిపించబోతున్నాడు. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ అనంతరం గాయంతో జట్టుకు దూరంగా ఉన్న షమి, ఇప్పుడు 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ముంగిట పునరాగమనం చేయడానికి సిద్ధమయ్యాడు. ఇంగ్లాండ్‌తో జరుగనున్న టీ20 సిరీస్, వన్డే సిరీస్‌తో పాటు తర్వాత జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం కూడా అతడు ఎంపికయ్యాడు. షమి రీ ఎంట్రీపై భారత మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ సంతోషాన్ని వ్యక్తం చేశాడు. షమి జట్టులో చేరడంతో టీమ్ఇండియా బలం మరింత పెరిగిందని ఆయన చెప్పారు. షమి ఫిట్‌గా ఉన్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. అతను జస్‌ప్రీత్ బుమ్రా తర్వాత భారతదేశంలో బౌలర్ అని నేను భావిస్తున్నాను. షమి కొంత భయాందోళనతో ఉండవచ్చు, ఎందుకంటే మోకాలి గాయం తర్వాత చాలా కాలం క్రికెట్ ఆడడం. కానీ దేశవాళీ క్రికెట్లో బెంగాల్ తరఫున ఆడడం అతడికి ఎంతో అనుకూలంగా ఉంటుందని నేను నమ్ముతాను. ఈ అనుభవం రాబోయే మ్యాచ్‌ల్లో అతడికి ఎంతో ఉపయోగపడుతుంది. షమి జట్టులోకి రావడం, బుమ్రాపై భారం తగ్గించడంతో టీమ్ఇండియా ప్రదర్శన మెరుగుపడుతుంది. బుమ్రా ఒక ఎండ్ నుంచి, షమి మరో ఎండ్ నుంచి బౌలింగ్ చేయడం విశేషంగా ఉంటుంది. ఈ ద్వయం టెస్టు క్రికెట్లో కూడా సక్సెస్ అయ్యింది" అని గంగూలీ పేర్కొన్నాడు. ఇటీవల ముగిసిన బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో జస్‌ప్రీత్ బుమ్రా పేస్ బౌలింగ్‌లో పెద్ద భారం మోశాడు. అతను ఎక్కువ పని భారం ఉన్న కారణంగా గాయపడ్డాడు. బుమ్రా ఫిట్‌నెస్ గురించి ఆందోళన ఉండగా, షమి తిరిగి జట్టులో చేరడం టీమ్ఇండియాకు ఎంతో ఊరట కలిగించిందని చెప్పవచ్చు. ఈవేళ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో బుమ్రా కూడా ఉన్నాడు, అతడు ఫిట్‌గా ఇంగ్లాండ్‌తో మూడో వన్డేలో ఆడనున్నాడు. బుమ్రా, షమి ద్వయం కలిసి రాణించి, భారత్‌ను ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిపేందుకు అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బిలియనీర్ల జాతర.. వారానికి నలుగురు కొత్త కోటీశ్వరులు

## ప్రపంచవ్యాప్తంగా వారానికి నలుగురు అవతరణ

## గత ఏడాది వెల్లువలా కొత్త కోటీశ్వరులు

## రూ.170 లక్షల కోట్లు పెరిగిన సంపన్నుల సంపద

## ఆక్స్‌ఫామ్ నివేదికలో వెల్లడి

**దావోస్, అక్షిత ప్రతినిధి :**

ప్రపంచవ్యాప్తంగా సంపన్నుల సంపద వేగంగా పెరుగుతూపోతున్నది. కొత్త బిలియనీర్లూ అంతే స్పీడుగా పుట్టుకొస్తున్నారు. గత ఏడాది సగటున వారానికి నలుగురు బిలియనీర్లు అవతరించారని ఆక్స్‌ఫామ్ తాజా నివేదిక తెలియజేసింది మరి.

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వార్షిక సదస్సు (డబ్ల్యూఈఎఫ్) సందర్భంగా 'టేకర్స్ నాట్ మేకర్స్' పేరిట ఆక్స్‌ఫామ్ సోమవారం ఈ నివేదికను విడుదల చేసింది. ఏటా ఈ సదస్సు తొలిరోజు అంతర్జాతీయ అసమానతలపై ఈ ప్రతిష్ఠాత్మక నివేదికను విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, ఈసారి రిపోర్టు పేరుకు తగ్గట్టుగానే.. ప్రపంచంలోని ధనికులకు, మిగతా జనాభాకు మధ్యనున్న సంపద అంతరాన్ని గట్టిగానే ఆవిష్కరించడం విశేషం.

### మూడు రెట్లు వేగంగా..

2023తో పోల్చితే 2024లో ప్రపంచంలోని శ్రీమంతుల సంపద మూడు రెట్లు వేగంగా పెరగడం గమనార్హం. ప్రపంచ బిలియనీర్ల సంపద ఏకంగా ఈ ఒక్క ఏడాదే 2 లక్షల కోట్ల డాలర్లు (రూ.170 లక్షల కోట్లు) పెరిగిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 10 మంది అత్యంత ధనవంతులు కలిసి నిరుడు రోజూ సగటున 100 మిలియన్ డాలర్లు సంపాదించారని ఆక్స్‌ఫామ్ పేర్కొన్నది. అంతేగాక వీరి సంపదలో 99 శాతం కోల్పోయినా ఇంకా వారు బిలియనీర్లుగానే ఉండొచ్చని చెప్తూ ప్రస్తుతం వారెంత ధనవంతులో చెప్పే ప్రయత్నం చేసింది. నిజానికి 2023లో రోజుకు 6.85 డాలర్ల కంటే తక్కువ ధనంతో బతుకు వెళ్లదీసినవారు 360 కోట్ల మంది అని ప్రపంచ బ్యాంక్ గణాంకాలు చెప్తున్నాయి. ప్రపంచ జనాభాలో ఇది దాదాపు సగానికి సమానం కావడం గమనార్హం. అయితే 1990 నుంచి ఆర్థిక సంక్షోభాలు, సంఘర్షణలు, వాతావరణ మార్పులు పెద్ద ఎత్తున ఉంటున్నా.. పేదరికంలో జీవిస్తున్నవారి సంఖ్య మాత్రం బాగానే తగ్గిందని చెప్పవచ్చంటూ ఆక్స్‌ఫామ్ పేర్కొన్నది.

### లండన్‌పై పర్చినా మిగిలే ఉంటది

1765 నుంచి 1900 మధ్య సాగిన వలసవాదంలో భారత్ నుంచి బ్రిటన్‌కు చేరిన సంపద విలువ ఇప్పుడు 64.82 ట్రిలియన్ డాలర్లుగా ఉంటుందని తాజా నివేదికలో ఆక్స్‌ఫామ్ వెల్లడించింది. ఇక ఇందులో సగానికిపైగా అక్కడున్న శ్రీమంతుల్లో 10 శాతం మంది వద్దే ఉన్నదని, దాని విలువ 33.8 ట్రిలియన్ డాలర్లుగా పేర్కొన్నది. బ్రిటీష్ 50 పౌండ్ నోట్లతో లండన్ నగరం మొత్తాన్ని నాలుగుసార్లు పరిచినా ఇంకా ఆ విలువను అందుకోలేమని ఈ సందర్భంగా ఆక్స్‌ఫామ్ వ్యాఖ్యానించడం గమనార్హం. కాగా, వ్యాపారం పేరుతో భారత్‌కు వలస వచ్చిన ఆంగ్లేయులు.. ఇక్కడి అపారమైన సంపదను వారి దేశానికి కొల్లగొట్టుకుపోయారని చరిత్ర చెప్తున్న నేపథ్యంలో తాజా నివేదిక ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# కంట్రోల్‌ఎస్ డాటా సెంటర్ పార్క్

## 40 ఎకరాల విస్తీర్ణంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న సంస్థ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రముఖ టెక్నాలజీ సేవల సంస్థ కంట్రోల్‌ఎస్..హైదరాబాద్‌లో 40 ఎకరాల స్థలంలో నూతన డాటాసెంటర్ పార్క్‌ను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించింది. నగరానికి సమీపంలోని చంద్రవెల్లి ఇండస్ట్రీయల్ పార్క్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఈ డాటా సెంటర్ పార్క్ సామర్థ్యం 600 మెగావాట్లు. ప్రస్తుతం సంస్థ 52 మెగావాట్ల కెపాసిటీ సామర్థ్యం కలిగివున్నది. ఈ పార్క్ అందుబాటులోకి వస్తే మొత్తం సామర్థ్యం 600 మెగావాట్లకు పైకి చేరుకోనున్నది. ఈ సందర్భంగా కంట్రోల్‌ఎస్ డాటాసెంటర్స్ లిమిటెడ్ చైర్మన్ శ్రీధర్ పిన్నపురెడ్డి మాట్లాడుతూ..భారత్‌లో అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందు వరుసలో ఉన్నదని, వ్యాపార విస్తరణలో భాగంగా ఇక్కడ డాటాసెంటర్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రస్తుతం సంస్థకు హైదరాబాద్‌లో మూడు డాటాసెంటర్లతోపాటు ముంబై, చెన్నై, బెంగళూరు, నోయిడా, కోల్‌కతాలో కూడా సెంటర్లు ఉన్నాయి. భారత్‌లో 1,300 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డాటా సెంటర్లు ఉండగా, 2026 నాటికి ఇది 1,800 మెగావాట్లకు చేరుకోనున్నదని సర్వేలు అంచనావేస్తున్నాయి. భారత్‌లో డిజిటల్ ట్రాన్స్‌పర్మేషన్, ఏఐ, క్లౌడ్, ప్రాంతీయంగా డాటా సేవలకు డిమాండ్ అధికంగా ఉండటం ఇందుకు కారణమని తెలిపింది.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం అందించిన బిజెపి నాయకులు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రానికి చెందిన నిరుపేద పోలే కుమారస్వామి తల్లి పోలే ఎల్లమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను మండల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు కర్ర శ్రీనివాసరెడ్డి పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నూనె అనిల్ మండల ప్రధాన కార్యదర్శి నవీన్ బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెంద్యాల గణేష్ బీజేవైఎం మండల అధ్యక్షుడు మంచాల సుమన్ బీజేవైఎం మండల కార్యదర్శి జక్కుల సందీప్ యువ మోర్చా నాయకులు భాస్కర్ హరీష్ రాకేష్ తదిరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించాలి

**చేర్యాల జనవరి 21 అక్షిత ప్రతినిధి:**



జాతీయా రోడ్ భద్రత మహోత్సవాల సందర్భంగా మంగళవారం చేర్యాల ఎస్ఐ నీరేష్ సిబ్బందితో కలిసి ఆకునూరు గ్రామంలో వాహనదారులకు ప్రయాణికులకు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధన గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపవద్దని సూచించారు. వాహనం నడిపేటప్పుడు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, అలాగే టూ వీలర్ వాహనదారునికి హెల్మెట్ ఉండాలని, వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు రహదారులు ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్



**కోదాడ అక్షిత ప్రతినిధి**

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి భవ్యాలు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని కోర్టు ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోదాడ బర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి నిర్వహిస్తున్న క్రీడా పోటీలను అధ్యక్షులు ఎస్ ఆర్ కే మూర్తితో కలిసి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. క్రీడలు ఐకమత్యం,స్నేహభావం పెంపొందించడంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఒత్తిడి నుంచి బయటపడేందుకు న్యాయవాదులు, సిబ్బంది క్రీడా పోటీల్లో పాల్గొనాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కే.మూర్తి, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి,ఉపాధ్యక్షులు గట్ల. నరసింహారావు, జనరల్ సెక్రటరీ చింతకుంట్ల. రామిరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలివేరు వెంకటేశ్వర్లు, గేమ్స్ సెక్రటరీ హేమలత, బాదే దుర్గ, దొడ్డ శ్రీధర్, ఈదుల కృష్ణయ్య, ఎండి రియాజ్, కోదండపాణి, మల్లికార్జునరావు, ఎండి నసీర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామ సభలు ఏర్పాటు



**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

తెలంగాణ ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మ భరోసా,పథకాల కార్యక్రమంపై 21-01-2025 నుండి 24-01-2025 వరకు గ్రామ పంచాయతీ లలో గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఇందులో బాగంగా మంగళవారం నడిగడ్డ,నల్ల మెట్ట తండా,బంగారికుంట తండా,జిలకరకుంట తండా గ్రామ పంచాయతీ లలో గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగింది. జిలకరకుంట తండా గ్రామ పంచాయతీ లో జరిగిన సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.డి,మోసిన్ బిన్ అహ్మద్,ఎస్ ఐ శేఖర్,తహశీల్దార్ శ్రీనివాస్,ఆర్ ఐ శ్యామ్, శ్వేత,పం.కార్యదర్శి సురేష్ అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నోడల్ అధికారులు,స్పెషల్ ఆఫీసర్,పంచాయతీ కార్యదర్శులు,గ్రామ ప్రజలు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్‌లో ప్రజాపాలన వార్డు సభ...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**





తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన వార్డు సభల్లో భాగంగా...దుండిగల్ పురపాలక పరిధిలోని వార్డ్.1నుండి, వార్డు -7 వరకు నిర్వహించడం జరిగింది, ఈ వార్డుల నందు ఇందిరమ్మ ఇళ్ల సర్వే లిస్ట్ లను, రేషన్ కార్డు లిస్టులను, రైతు భరోసా లిస్టులను చదివి వినిపించారు.అదేవిధంగా ఇంకా ఎవరైతే అర్హులైన వారి వద్ద నుండి కూడా కొత్తగా ఇందరమ్మ ఇండ్లు, రేషన్ కార్డ్ దరఖాస్తులు, రైతు భరోసా, మొదలగు దరఖాస్తులను 906 తీసుకోవడం జరిగింది, ఇదేవిధంగా ఈనెల 24 వరకు, మిగిలిన వార్డులలో కూడా వార్డ్ లలో లో నిర్వహిస్తామని ఎవరైనా లబ్ది పొందని వారు ఎవరైనా ఉంటే, ఈ వార్డు సభల యందు కొత్తగా అప్లికేషన్ పెట్టుకోవచ్చు అని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె సత్యనారాయణ రావు, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస రెడ్డి వార్డ్ కౌన్సిలర్లు, మేనేజర్ బి లక్ష్మయ్య, రెవిన్యూ ఆఫీసర్ బి ప్రభాకర్, మున్సిపల్ ఇంజనీర్ బి సురేందర్ నాయక్, టి పి ఓ బి సంజన, వాడు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

# ఉప్పలంచ మాజీ సర్పంచ్ బండారు మల్లయ్యపై హత్యాప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్

**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉప్పలంచ మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య పై దాడి చేసిన వారిని తక్షమే గుర్తించి నిందుతులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ డిమాండ్ చేశారు. శాలిగౌరారం మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అన్నెబోయిన సుధాకర్ మాట్లాడుతూ ఉప్పలంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు మల్లయ్య 2 సార్లు సర్పంచ్ గా గ్రామానికి విశిష్ట సేవలు అందిస్తూ గ్రామాభివృద్దిలో ముందుండి తన,మన అనే బేధం లేకుండా అందరికీ తలలో నాలుకగా ఉండే మంచి సౌమ్యుడైన వ్యక్తి అన్నారు. వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన నేపథ్యంలో కొందరు వ్యక్తులు మాటు వేసి అతనిపై మూకుమ్మడిగా కత్తులతో,రాడ్డులతో విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచి చంపే ప్రయత్నం చేశారు.వారు ప్రస్తుతం హాస్పిటల్ లో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు వారు ఎంతో సౌమ్యుడిగా ఎవరికి హానికలిగించకుండా ఉండే వ్యక్తిని ఇలా చేయడం హేయమైన చర్యన్నారు.ఈ చర్యకు పాల్పడిన ఎవరైనా ఉపేక్షించేది లేదని వారిని కఠినంగా శిక్షించాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. మండల,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫక్షాన మల్లయ్య త్వరగా కోలుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యంపీపి భూపతి అంజయ్య,మాజీ సర్పంచ్ అల్లి సైదులు,జిల్లా నాయకులు పెరుమాండ్ల నరేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేష్,,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల రమేష్,మండల కాంగ్రెస్ నాయకులు లికడారి అంజయ్య,వంగూరి వెంకన్న,రామగిరి,లింగోటం గ్రామ శాఖ అధ్యక్షులు మొగుల్ల శ్రీను,లోడె సత్తయ్య పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం

## మందుల సామేల్





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు లబ్ధిదారుల ఎంపికై నిర్వహిస్తున్న గ్రామసభలలో భాగంగా, మంగళవారం ఆయన శాలిగౌరారం మండలం,వంగమర్తిలో నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులకు గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించిన నేపద్యంలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు .ఈ గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఏర్పాటైన సమయంలో 17,000 కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ ఉండేదని, అయితే గడిచిన 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని, ఒక్కరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు ,యువత, రైతులు ,విద్యార్థులు ఇలా సమాజంలోని అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని ప్రజాపాలన కొనసాగించాలని నిర్ణయించడం జరిగిందని , అందుకే అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి ఆయా పథకాలకు దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, అర్హులైన వారి పేర్లను గ్రామసభల ద్వారా చదివి వినిపించి గ్రామసభల ఆమోదం పొందిన తర్వాత వారికి ఆయా పథకాల కింద లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు. జాబితాలో ఎవరి పేర్లైనా రాకుంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆయా పథకాలకు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చుని, గ్రామసభలోనే దరఖాస్తు సమర్పించవచ్చుని, ఒకవేళ ఎవరైనా గ్రామ సభకు రానివారు ఉంటే ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన మీ- సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసాను అర్హులైన అందరికీ ఇవ్వడం జరుగుతుందని,అందువల్ల ఎవరు చింతించాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధిలో భాగంగా చిత్తరువు నుండి హైవే వరకు రెండు కోట్ల రూపాయలతో రహదారి మంజూరు అయిందని త్వరలోనే పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, శాలిగౌరారం ప్రత్యేక అధికారి ,ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మన్య నాయక్, ఎంపీడీవో ఇతర అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పారదర్శకంగా నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం వేపాలసింగారం గ్రామం లో ప్రజాపాలన గ్రామ సభలో ఆర్ డి ఓ శ్రీనివాసులు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించటానికి ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ఈ నాలుగు పథకాలకి అర్హులైన లబ్దిదారులకి అన్ని పథకాలు అందించటమే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు.

### రైతు భరోసా

వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమం కొరకు రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేయు ప్రతి ఎకరానికి పెట్టుబడి సహాయానికి 12,000 రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. వేపాలసింగారం గ్రామంలో సాగు చేయని భూములని 15:12 ఎకరాలు సిబ్బంది సర్వే చేసి గుర్తించటం జరిగిందని అట్టి భూములకి రైతు భరోసా పథకం వర్తించదని తెలిపారు.

### ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

ప్రజపాలనలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీలకి సంవత్సరానికి రెండు విడతలుగా 12,000 ఆర్థిక సహాయం చేయటానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబడుతుందని తెలిపారు. ఈ పథకం కొరకు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో నమోదు అయి ఉండి 2023-24 ఆర్థిక సంవత్సరం లో కనీసం 20 రోజులు పని చేసి భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని ఈ గ్రామం లో 93 మందిని గుర్తించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

### నూతన రేషన్ కార్డులు

రేషన్ కార్డు లేని వారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న, ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన 648 దరఖాస్తులను సిబ్బంది సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయటం జరిగిందని ఈ గ్రామ సభ ద్వారా లబ్ధిదారుల జాబితాను వివరించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.


### ఇందిరమ్మ ఇల్లులు

ఇండ్లు లేని వారు ప్రజాపాలన సభ లో దరఖాస్తు లు స్వీకరించటం జరిగిందని ఈ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి గుడిసెలు, రేకులు, పెంకుటిల్లులు, పక్కా ఇల్లులు, కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని గుర్తించి వారిలో అర్హులైన సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలను 356 మందితో ఒక జాబితా, స్థలం లేని నిరుపేదలను 226 మందితో మరో జాబితాతో ఎంపిక చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ప్రజాపాలన గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు కొరకు ప్రకటించిన లబ్ధిదారుల జాబితా లో పేర్లు లేకపోయినా,ఏమైనా అధికారుల తప్పిద్దాల వల్ల జాబితాలో అర్హులని అనర్హులుగా గుర్తించిన గ్రామ సభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అలాగే ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవకేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తదుపరి సిబ్బంది క్షేత్ర స్థాయి లో పరిశీలించి అర్హులైన నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తామని కలెక్టర్ అన్నారు.నేడు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో రైతు భరోసా పథకం కొరకు 2 దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 163 దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డులు 63 దరఖాస్తులు ,ఇందిరమ్మ ఇండ్ల కొరకు 134 దరఖాస్తులు వచ్చాయని ఇట్టి దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తర్వాత అర్హులని గుర్తిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ, జి పి ప్రత్యేక అధికారి మౌనిక, ఏ పి ఓ శైలజ,సివిల్ సప్లై డి టి నాగేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# అండర్‌వరల్డ్ 'హాంగ్‌కాంగ్ వారియర్స్'




యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన 'హాంగ్‌కాంగ్ వారియర్స్' చిత్రం ఈ నెల 24న తెలుగులో విడుదలకానుంది. లూయిస్ కూ, సమ్మోకామ్-బో-హంగ్, రిచీ ప్రధాన పాత్రల్లో నటించారు. ఎన్‌వీఆర్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నది. 'శరణార్థిగా హాంగ్‌కాంగ్‌లోకి అడుగుపెట్టిన ఓ యువకుడు తన జీవనం కోసం అక్కడి అండర్‌వరల్డ్ ప్రపంచంలోకి అడుగుపెడతాడు. ఈ నేపథ్యంలో తన మనుగడ కోసం అతను సాగించిన పోరాటమేమిటన్నదే ఈ చిత్ర కథాంశం. హాంగ్‌కాంగ్ సినీ చరిత్రలో వెయ్యి కోట్లు వసూలు చేసి సంచలనం సృష్టించింది. పవర్‌ఫుల్ యాక్షన్ ఎపిసోడ్స్‌తో ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతుంది' అని ఎన్‌వీఆర్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ తెలిపింది.



# చెట్టుకు, మనిషికి మధ్య ప్రేమకథ

ప్రముఖ దర్శకుడు సుకుమార్ తనయ సుకృతి వేణి ప్రధాన పాత్రలో నటించిన 'గాంధీ తాత చెట్టు' చిత్రం ద్వారా దర్శకురాలిగా పరిచయమవుతున్నది పద్మావతి మల్లాది. ఈ సినిమా ఈ నెల 24న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా దర్శకురాలు పద్మావతి మల్లాది సోమవారం పాత్రికేయులతో ముచ్చటించింది. తన నేపథ్యం గురించి చెబుతూ 'నా స్వస్థలం హైదరాబాద్. పీజీ పూర్తయ్యాక చంద్రశేఖర్ యేలేటి దగ్గర దర్శకత్వ శాఖలో పనిచేశా. 'రాధేశ్యామ్'కు రచయితగా, 'మహానటి' చిత్రానికి డైలాగ్ రైటర్‌గా వర్క్ చేశా. 'బృంద' అనే వెబ్‌సిరీస్‌కు రచయితగా పనిచేశా' అని చెప్పింది. తన స్నేహితుడు చెట్టుకు, మనిషికి మధ్య లవ్‌స్టోరీ రాస్తే బాగుంటుందని చెప్పడంతో ఆ ఐడియా నుంచి 'గాంధీ తాత చెట్టు' కథ రాసుకున్నానని, ఒక అమ్మాయి అహింసావాదంతో ఊరిని, చెట్టుని ఎలా కాపాడిందన్నదే కథాంశమని వివరించింది. ఈ సినిమాలో సందేశంతో పాటు, హృదయాన్ని కదిలించే భావోద్వేగాలుంటాయని తెలిపింది.



# బికిని అందాలతో హీట్ పుట్టిస్తున్న వేదిక కుమార్

# విజయ్ సినిమా డేట్ మారిందా?



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. 'వీడీ 12' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని మార్చి 28న విడుదల చేస్తున్నట్లు గతంలో ప్రకటించారు. తాజా సమాచారం ఈ సినిమా మే 30న ప్రేక్షకుల ముందుకురాబోతున్నట్లు తెలిసింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు', మ్యాడ్‌స్క్వేర్ చిత్రాలు వరుసగా మార్చి 28, 29 తేదీల్లో రిలీజ్ కానున్నాయి. ఈ నేపథ్యంలో విజయ్ దేవరకొండ సినిమా రిలీజ్ డేట్‌ను రీషెడ్యూల్ చేశారని వార్తలొస్తున్నాయి. ఈ విషయంలో చిత్ర బృందం నుంచి త్వరలో అధికారిక ప్రకటన రానుందని చెబుతున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తీయబోతున్నామని నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఇటీవలే తెలియజేశారు. ఈ నేపథ్యంలో విజయ్ దేవరకొండ-గౌతమ్ తిన్ననూరి సినిమాపై అభిమానుల్లో ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి.

# ముగ్గురు ప్రాణస్నేహితుల 'భైరవం'

బెల్లకొండ సాయిశ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకుడు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. అదితిశంకర్, ఆనంది, దివ్యపిట్కల్లె కథానాయికలు. సోమవారం టీజర్‌ను విడుదల చేశారు. ఓ గ్రామంలో వారాహి గుడి నేపథ్యంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల చుట్టూ కథ నడిచే కథ ఇది. ఒకరికోసం ఒకరు ఎంతవరకైనా తెగిస్తారు.



# థ్రిల్లర్ కథతో 'ఐడెంటిటీ'

టోవినో థామస్, త్రిష ప్రధాన పాత్రల్లో నటించిన మలయాళ చిత్రం 'ఐడెంటిటీ' తెలుగులో అదే పేరుతో ఈ నెల 24న విడుదలకానుంది. మలయాళ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించిన ఈ చిత్రాన్ని శ్రీవేదాక్షర మూవీస్ పతాకంపై చింతపల్లి రామారావు తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్మాత మాట్లాడుతూ..హత్య కేసు పరిశోధన నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించారని, త్రిష పాత్ర ప్రధానాకర్షణగా నిలుస్తుందని, తెలుగు ప్రేక్షకులు మెచ్చే అన్ని అంశాలుంటాయని అన్నారు. మర్డర్ మిస్టరీ ఛేదించే విషయంలో ఓ ఆర్టిస్టు పోలీసులకు ఏ విధంగా సహాయం చేశాడు? చివరకు హత్యా రహస్యాన్ని ఎలా ఛేదించారనే అంశాలు థ్రిల్‌ని పంచుతాయని నటుడు వినయ్‌రాయ్ తెలిపారు. వినయ్‌రాయ్, మందిరా బేడీ తదితరులు నటించిన ఈ చిత్రానికి కెమెరా: అఖిల్ జార్జ్, సంగీతం: జేక్స్ బెజోయ్, రచన-దర్శకత్వం: అఖిల్ పాల్, ఆనాస్‌ఖాన్.



# మున్సిపాలిటీలో ప్రజా పాలన సభలు ప్రారంభం



**చేర్యాల జనవరి 21 అక్షిత ప్రతినిధి:**

ప్రజా పాలనలో భాగంగా చేర్యాల మున్సిపల్ పట్టణంలోని 1 నుండి 3 వార్డులకు సంబంధించిన కౌన్సిలర్ మరియు వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో వార్డు సభలు నిర్వహించడం జరిగింది. ఈ వార్డు సభలో అధికారులు పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డుల కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ అంకుగారి స్వరూప రాణి, మున్సిపల్ కమిషనర్ ఎస్ నాగేందర్, మూడు వార్డుల కౌన్సిలర్లు చెవిటి లింగం, మంగోలి చంటి, కాంగ్రెస్ చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ అధికారులు, అంగన్వాడి టీచర్లు, ఆర్పిలు మూడు వార్డ్ ల ప్రజలు పాల్గొనడం జరిగినది.

# ప్రజా పాలన సమర్థవంతంగా నిర్వహించాలి

## మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

ప్రజా పాలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం 1వ వార్డులో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయాలని ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే సంక్షేమ పథకాల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వార్డు ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికే కాకుండా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకుని వారు కంగారు పడకుండా ఇప్పుడు నిర్వహిస్తున్న వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేములకొండ పద్మ సైదులు, హౌసింగ్ ఏఈ, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలంలో అనర్హులకే ప్రభుత్వ పథకాలు

## -ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులలో పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో గతం లో విచ్చలవిడిగా రేషన్ కార్డులు జారీ చేశారు. ఒక గ్రామంలో వెయ్యి మంది జనాభా ఉంటే 450 రేషన్ కార్డులు ఉన్నాయి. 10- 20 ఎకరాలు భూములు ఉన్న వారికి సైతం తెల్ల రేషన్ కార్డులు జారీ చేశారు. ట్రాక్టర్లు ఖరీదైన కారులు ఇతర ప్రాంతాలలో విలువైన స్థలాలు ఉన్నవారికి సైతం రేషన్ కార్డులు మంజూరు చేశారు. దీంతో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో సైతం మళ్లీ వారికే లబ్ధి చేకూరనుంది. మొదటిరోజు గ్రామ సభలలో ఆరుల జాబితా ప్రకటించారు. గ్రామాలలో స్థానికంగా నివాసం ఉండని వారు కనీసం స్థానిక ఆధార్ కార్డు లేని వారు అర్హత సాధించటం విశేషం. 20 ఎకరాలు భూమి పట్టా ఉన్న ఓ వ్యక్తి ఇందిరమ్మ ఇంటికి అర్హత సాధించారు. అధికారులు పూరి ఇళ్లల్లో ఉండే పేదలకు ప్రాధాన్య తెచ్చి 3 ఎకరాలలోపు భూములు ఉన్నవారికి ఇల్లు కేటాయించి న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సిఎం మమతవి తొందరపాటు చర్య

## ఆర్జీకర్ మృతురాలి తండ్రి ఆరోపణలు

**కోల్‌కతా, అక్షిత ప్రతినిధి:**

ఆర్జీకర్ ఘటన లో దోషి సంజయ్‌రాయ్‌కు మరణశిక్ష విధించాలంటూ బెంగాల్ సర్కారు మంగళవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. సర్కారు తీరును మృతురాలి తండ్రి తప్పుపట్టారు. ఈ వ్యవహారంలో సీఎం మమతా బెనర్జీ తొందరపాటు చర్యలు అవసరం లేదని అన్నారు 'రేపు మాకు తీర్పు కాపీ వస్తుంది. దానిని పరిశీలించిన తర్వాత ఏమి చేయాలో నిర్ణయించుకుంటాం. అప్పటివరకు సీఎం మమతా బెనర్జీ తొందరపాటు చర్యలు తీసుకోకూడదు. ఆమె ఎన్నో మాటలు చెప్పి.. సాక్ష్యాలను తారుమారు చేశారు. వాటిని తారుమారు చేసిన వారిలో పోలీస్ కమిషనర్, ఇతరుల ప్రమేయం ఉంది. ఇవన్నీ మమత చూడలేదా..?' అని సూటిగా ప్రశ్నించారు. సీబీఐ సరైన సాక్ష్యాధారాలు సమర్పించలేక పోవడం వల్లే..స్థానిక కోర్టులో జీవిత ఖైదు పడినట్లు భావిస్తున్నామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలకు కారణమైన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషిగా తేలిన సంజయ్ రాయ్‌కు న్యాయస్థానం సోమవారం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. మరణించే వరకూ జైలు జీవితం గడపాలని పేర్కొనింది. దోషికి రూ.50 వేల జరిమానా కూడా విధిస్తూ సోమవారం తీర్పు వెలువరించింది. గత ఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్.జి.కర్ ప్రభుత్వ ఆసుపత్రి-వైద్య కళాశాల సెమినార్ రూమ్‌లో నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం కేసులో శనివారం న్యాయస్థానం పౌర వాలంటీర్ సంజయ్‌ను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. సోమవారం అతనికి శిక్ష ఖరారు చేసింది. ఈ తీర్పుపైనే బెంగాల్ ప్రభుత్వం కలకత్తా హైకోర్టుకు వెళ్లింది.

# ఉన్నది ఉన్నట్లు... ఉండదు కనికట్టు

## ప్రజల పక్షం... అక్షిత అక్షరం

## ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమీ షనర్ డా. హరీష్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



ఉన్నది ఉన్నట్లు... ఉండదు కనికట్టుగా ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందనిఐఅండ్ పిఆర్ స్పెషల్ కమీ షనర్ డా. హరీష్ అన్నారు. మంగళ వారం అక్షిత తెలుగు జాతీయ దిన పత్రిక 2025 నూతన క్యాలండర్ ను అక్షిత చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా.. స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. వాస్తవాలకు దర్పణం పట్టేలా అక్షిత అక్షర సమరం సాగిస్తుందన్నారు. అనతి కాలంలోనే పాఠకుల ఆదరణను చురగొని ప్రధాన స్రవంతి కల్గిన పత్రికలకు ధీటుగా అక్షిత వెలుగొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చిన్న మధ్యతరహా దిన మాస పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్, నాగరాజు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలి

## మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి





**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

అభివృద్ధి లో అందరూ భాగస్వామ్యులు కావాలని, సూర్యాపేట పట్టణంలో శాంతియుత వాతావరణంలో ఇప్పటి మాదిరిగానే ప్రజలు మున్ముందు కూడ అందరూ కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలని, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు జరిగిన సూర్యాపేట మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని పదవి కాలం ముగింపు సందర్భంగా కౌన్సిలర్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో సూర్యాపేట మున్సిపాలిటీకి పెద్దఎత్తున నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేసినట్లు చెప్పారు. సూర్యాపేట పోరాటాల గడ్డ అని, ఇక్కడ వ్యాపారులు కూడ పోరాటాలలో పాల్గొన్న చరిత్ర వుందని, ఆ చైతన్యంతోనే దళిత మహిళను మున్సిపల్ చైర్మన్ గా నియమించామని అన్నారు. గతంలో సద్దల చెరువు ను మినీ ట్యాంక్ బండ్ గా నిర్మాణం చేసుకున్నామని, పుల్లారెడ్డి చెరువు వద్ద పనులు పూర్తి కాలేదని, అలాగే నల్లచెరువు వద్ద కూడ మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం చేయడానికి సూర్యాపేట ఎమ్మెల్యే గా తనవంతు కృషి చేస్తానని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ కార్మికులు, సిబ్బంది మెరుగైన పనితీరుతోనే మున్సిపాలిటీ కి జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయని, ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించి, పట్టణ అభివృద్ధి లో శాంతి భద్రతలను కాపాడడంలో సమన్వయంతో కలిసిమెలిసి పనిచేయాలని అన్నారు. పట్టణంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ లు ప్రశ్నించారు. బస్తీలలో నీటి సరఫరా ను మెరుగు పరచాలని, పేదలు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు కౌన్సిలర్ లు కమీషనర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, 44 వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ వార్డులో పలు సమస్యలపై మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి సరఫరా పెంచాలని, మరియు శానిటేషన్ సిబ్బందిని పెంచాలని ఆయన తెలిపారు.అనంతరం మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి తో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఫ్లోర్ లీడర్ లు, కౌన్సిలర్ లతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

# ఎమ్మెల్యే ఎంపీలను కలిసిన అఖిలపక్ష జేఏసీ నాయకులు

**చేర్యాల జనవరి 21 అక్షిత ప్రతినిధి:**



చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 30వ తేదీన అఖిల పక్షాల జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల అంబేద్కర్ కూడలి వద్ద జరుపతలపెట్టిన మహాధర్నా కార్యక్రమానికి, మద్దతు తెలిపాలని కోరుతూ, మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డా పల్లా రాజేశ్వర రెడ్డి,బి ఆర్ఎస్ మరియు పార్లమెంట్ సభ్యులు యమ్ రఘునందన్ రావు బీజేపీ మరియు ఎలుగుబల్లి నర్సిరెడ్డి ఎమ్మెల్సీ, సిపిఎం మరియు పొన్నాల లక్ష్మయ్య మాజీ మంత్రి ని మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ ని మరియు పొగాకు జయరాంచందర్ రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు టీడీపీ లను ఆహ్వానించడము జరిగినది. ఈ నాయకులను కలిసిన వారిలో అఖిలపక్ష జేఏసీ చైర్మన్ వకుళభరణం నర్సయ్య పంతులు, నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య, బూరుగు సురేష్, వెంకట్ మావో, ఒగ్గు రాజు, పూర్మ వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.



# అర్హత ఉన్నవారందరికి ప్రభుత్వ పథకాల ఎంపిక

## జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి

**చేర్యాల జనవరి 21 అక్షిత ప్రతినిధి:**



అర్హత ఉన్న వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎన్నిక చేయడం జరుగుతుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో పాల్గొన్నారు. ప్రజా పాలన గ్రామ సభ ఉద్దేశాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి చదివి వినిపించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నేటినుండి 24 వ తేదీ వరకు నాలుగు రోజులు ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగిందని ఆ వెరిఫికేషన్ జాబితా ను గ్రామసభలలో సభ్యులకు వినిపించి అనర్హులు మరియు అర్హత ఉండి జాబితాలో లేని వారి గురించి ఇక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్లో దరఖాస్తులను స్వీకరించి మళ్లీ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తుది జాబితాను రూపొందించడం జరుగుతుంది అని అన్నారు. 2023 24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఈజీఎస్ లో కూలీలుగా పనిచేసే భూమిలేని రైతు కూలీలను ఎంపిక చేసి సంవత్సరానికి 12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఇవ్వడం జరుగుతుందని. వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించి రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందని అదేవిధంగా వ్యవసాయ యోగ్యం కానీ రాళ్లు రప్పలు ఉన్న భూమి, వివిధ ప్రాజెక్టుల కింద పైన భూమి, రహదారులు, వెంచర్లు తదితర భూములకు రైతు భరోసా ఇవ్వడం కుదరదని తెలిపారు. సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

ఉత్తమ్‌తోనే అభివృద్ధి సాధ్యం



వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

బుధవారం, 22 జనవరి 2025 పేజీలు : 8


# అక్షిత అక్షరం...
# ప్రజాదర్పణం

## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఉన్నది ఉన్నట్లు...ఉండదు కనికట్టు తరహా ప్రజల చేతుల్లో పాశు పతాస్త్రంగా ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళ వారం బిఆర్ కే భవన్ అక్షిత తెలుగు జాతీయ దిన పత్రిక 2025 క్యాలెండర్ ను అక్షిత చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగితో కలిసి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు... ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాయుధంగా అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక ముందుకు సాగుతుందన్నారు.



నిజాలను నిర్భయంగా... స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతు ందన్నారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. మూడు దశాబ్దాల తన జర్నలిజం పయనంలో ముక్కుసూటిగా, ఉన్నది ఉన్నట్లుగా వార్తలు రాస్తూ ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. అక్షిత తెలుగు జాతీయ దినపత్రికను గత...మిగతా 2లో



## మీసా క్యాలెండర్లు-2025 ఆవిష్కరణ

వార్త 8లో



## రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని వినతి..

వార్త 8లో



## మంద కృష్ణ మాదిగను అవమానించిన వ్యక్తిపై చర్య తీసుకోవాలి

వార్త 8లో

# అక్షిత అక్షరం... ప్రజాదర్పణం



(మొదటి పేజీ తరువాయి)

పదిహేనేళ్లుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధికై అక్షిత అక్షర శంఖారావం సాగిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చిన్న మధ్యతరహా దిన మాస పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్, బొమ్మపాల వెంకటయ్య, సీహెచ్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్షిత అక్షరం.. ప్రజాహితం

### టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాహితంగా అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక పరిడవిల్లుతుందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీఆకాంక్షించారు. మంగళవారం అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ మాట్లాడుతూ ప్రజల చేతుల్లో పాశు పతాస్త్రంగా..ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షరయజ్ఞం సాగిస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. వాస్తవాలకు దర్పణం పట్టేలా అక్షిత అక్షర సమరం సాగిస్తుందన్నారు. అనతి కాలంలోనే పాఠకుల ఆదరణను చురగొని ప్రధాన స్రవంతి కల్గిన పత్రికలకు ధీటుగా అక్షిత వెలుగొందు తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చిన్న మధ్యతరహా దిన మాస పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్, బొమ్మపాల వెంకటయ్య, సీహెచ్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శాలిగౌరారం ఐకేపీ ఏపీఎం గా భాధ్యతలు స్వీకరించిన రాములు

**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**



శాలిగౌరారం మండల ఐకేపీ ఏపిఎం గా ధర్నబోయిన రాములు మంగళవారం భాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏపిఎం గా పనిచేసిన జానకి నల్గొండ కు బదిలీ పై వెళ్లారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో పని చేసిన దర్నెబోయిన రాములు ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ సమభావన సంఘాల బలోపితానికి కృషి చేస్తున్నారు.

# వెల్జాల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి

## – బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

తలకొండపల్లి మండల పరిధిలో వెల్జాల్ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామ సభ నిర్వహించారు ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కసిరెడ్డి నారాయణరెడ్డి కి వెల్జాల్ గ్రామ బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వెల్జాల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని వినతి పత్రం అందజేశారు అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణాయ రెడ్డి సానుకూలంగా స్పందించి వెల్జాల్ గ్రామం మండల కేంద్రం కావటానికి అవసరమైన 5




గ్రామాల ఎంపిటిసి స్థానాల తీర్మానం. అన్ని పార్టీల నాయకులు మీరు ఇచ్చిన తీర్మానాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్ళి వెల్జాల్ మండలం అయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సాదక్ అల్లీ,శేఖర్ రెడ్డి,కల్వకోలు యాదగిరి,రాఘవెందర్,శ్రీశైలం గౌడ్, నీరంజన్ గౌడ్,ఇంజమూరి నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యం పేరుతో తెలంగాణాలో మరో ఎమర్జెన్సీ నడుస్తుంది

-ప్రతిపక్షాలపై అక్రమకేసులు పెట్టి వేదిస్తున్నారు

-కాంగ్రెస్ పార్టీలో మంత్రులని వాళ్ల నాయకులే విమర్శించే పరిస్థితి వచ్చింది

-బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ,ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్




**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఇందిరమ్మ రాజ్యం పేరుతో తెలంగాణాలో మరో ఎమర్జెన్సీ నడుస్తుందని ప్రతిపక్షాలపై అక్రమకేసులు పెట్టి వేదిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ,ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆరోపించారు. తెలంగాణ భవన్ ఖమ్మం బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశం నందు ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూమా నాయకులు కేటిఆర్ హారీష్‌రావు పై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. అరెస్టు చేయడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నారు. అనేక రకాల అబద్ధాలు ఆడి అమలు చేయలేనటువంటి హామీలను కూడా వారి యొక్క మేనిఫెస్టోలో చేర్చి ఒక అబద్ధాల పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం. ఏర్పడిందన్నారు.మా నాయకుడు కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడే ఏర్పడ్డది దానికి ఒక లక్ష్యం, దిశా నిర్దేశం చేసుకోవడానికి కొంత టైం ఇవ్వాలని మాకు చెప్పారు.ఒక ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీల మీద మనం ప్రజల తరఫున ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉన్నది.కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చి పన్నెండు నెలలు గడుస్తున్నా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. ఇల్లందులో సుమంత్ అనే తమ్ముడు కిస్తీలు కట్టలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన మీరందరూ చూశారు.ఒక్క సుమంతే కాదు ఈ రాష్ట్రంలో అనేకమంది ఆటో బిడ్డలు బలిదానాలు చేసుకుంటున్నారు.చేనేత కార్మికుల సిరిసిల్లలో ఏ విధంగా చేసుకున్నారో అదే విధంగా ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఆటో కుటుంబాలు ఆత్మహత్య చేసుకుంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ దగ్గర నుంచి ఎటువంటి స్కీము ఇంప్లిమెంట్ చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా తన క్యూ న్యూస్ ఛానల్ నందు కాంగ్రెస్ పార్టీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు చూపించిన నిజాలు వారు మంత్రి పదవిలో విఫలమయ్యారా సఫలమయ్యారా అనే సర్వే దీనికి నిదర్శనం. ప్రజలే నిగ్గు తేల్చారు.ప్రజలు ఇది గమనించాలి అన్ని అవతతవకలకు హామీల ఎగ్గొట్టడం లో రేసులో ముందున్న కాంగ్రెస్ పార్టీ గురించి ప్రజలందరూ తెలుసుకోవాలన్నారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వెంకట వీరయ్య మాట్లాడుతూఎన్నిసార్లు ఈ పేద ప్రజలు దరఖాస్తులు చేయాలి ప్రజా పాలన దరఖాస్తులు మరల మీసేవ యందు దరఖాస్తులు ఇదేం చోద్యమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గృహలక్ష్మి అనే పథకం కోసం కేవలం అధికారులు మాత్రమే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేశారు.దాని తర్వాత ప్రతి ప్రజా ప్రతినిధి ని ఇన్వాల్వ్ చేశారు.ఇప్పుడు ముందుగానే ఇందిరమ్మ కమిటీలు నిర్ధారణ చేస్తున్నారు. కేవలం కాంగ్రెస్ కార్యకర్తల చే ఏర్పాటు చేయబడ్డ ఈ కమిటీలు అవసరమా? ప్రభుత్వ నిర్లక్ష్యం మంత్రుల మధ్య ఐక్యత లేకపోవడం వల్లే ప్రభుత్వం హామీలను నెరవర్చలేకపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం మధిర నియోజకవర్గ నాయకులు బొమ్మెర రామ్మూర్తి యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి గ్రామ సభలో అధికారులపై విరుచుకుపడ్డ గ్రామ ప్రజలు

ఉన్న వారికే కానీ లేనివారికి న్యాయం జరగట్లేదని ప్రశ్నించిన గ్రామ ప్రజలు

అందరికీ న్యాయం జరిగేలాగా కృషి చేస్తామన్న జిల్లా అధికారి శ్రీనివాసరావు

**అక్షిత న్యూస్ అనంతగిరి**

రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన గ్రామ సభలు కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయగా సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో గ్రామ సభ కార్యక్రమం నిర్వహించగా గ్రామంలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డ్స్ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేర్లను అధికారులు చదవగా అదే గ్రామానికి చెందిన అర్హులైన వారి పేర్లు



లిస్టులో రాలేదని అన్ని ఉన్న వారికే లిస్టులో పేర్లు రాస్తున్నారని గ్రామ సభలో అనంతగిరి గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు అధికారులపై విరుచుకుపడ్డారు అధికారులు సర్వే చేయకుండా ఏ రకంగా లిస్టులో ఉన్నవారి పేర్లు నమోదు చేశారని ప్రశ్నించారు దీనిపై అధికారి గ్రామ ప్రజలకు పూర్తి వివరణ మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా అధికారి శ్రీనివాసరావు తెలియజేశారు ఇప్పుడున్న లీస్టులో ఎవరు అయితే పేర్లు అర్హులు కాని వారు ఉన్నారో వారి పేర్లను తొలగించి ఇప్పుడున్న లీస్ట్ పరిమితం కాదని అర్హులైన ప్రతి ఒక్కరూ మరలా దరఖాస్తులు చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు అదేవిధంగా దరఖాస్తులు చేసిన ప్రతి ఒక్కరి పేరు ఆన్లైన్లో నమోదు చేస్తామని ఎవరైతే అర్హులు కాని వారు లిస్టులో ఉన్నారో పూర్తిగా ఎంక్వయిరీ చేసి వారి పేర్లు తొలగిస్తామని అన్నారు లిస్టులో పేర్లు రానివారు ఎవరు బాధపడొద్దని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలాగా కృషి చేస్తామని అన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎం శ్రీధర్ , ఎంపీడీవో సుష్మ , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి , జూనియర్ అసిస్టెంట్ మాధవి , సుధీర్ కుమార్ రెడ్డి , అగ్రికల్చర్ ఏఈ మహేశ్వరి , ఫీల్డ్ అసిస్టెంట్ నీరజ, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించడం కోసమే గ్రామ సభలు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి జనవరి 26వ తేదీన ప్రారంభించనున్నరైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు అర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందించాలని ఉద్దేశంతోనే ప్రజాపాలన గ్రామసభలను నిర్వహిస్తున్నామని అధికారులు అన్నారు. మంగళవారం నాడు మండలంలోని కొత్తూరు సన్నూరు కొండూరు కేశవాపురం పోతిరెడ్డిపల్లి ఆరెగూడెం ఊకల్లు పెరికేడు గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులను తీసుకోవడం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను గ్రామ సభలో చదివి వినిపించారు. మండలంలోని కొండూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు పాలకుర్తి నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్డిస్ట్రిక్ మేనేజర్ సివిల్ సప్లైస్ సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజా పాలన అనేది నిరంతర ప్రక్రియ అని చివరి వ్యక్తి వరకు లబ్ధి అందేలా ప్రతి అర్హుదికి పథకాలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఎవరైనా ఇంకా అర్హత జాబితాలో మీ పేరు లేకుంటే దరఖాస్తు చేసుకోవాలని ఒకవేళ ఈరోజు చేసుకో లేకుంటే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి మరియు మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ వ్యవసాయ విస్తరణ అధికారి కావ్య ఉపాది హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ యాకూబ్ మరియు పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది నాయకుల పాల్గొన్నారు



# ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హుల ఎంపిక

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-పథకాల అమలు నిరంతర ప్రక్రియ
-నూతన కార్యక్రమాల లబ్ధిదారుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి



ఖమ్మం /అక్షిత బ్యూరో :

ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం ఖమ్మం నగరం 6 వ డివిజన్ లో నాలుగు నూతన పథకాల అమలుపై నిర్వహించిన గ్రామ/ వార్డు సభలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నాలుగు పథకాల అర్హుల ప్రాథమిక జాబితాను పరిశీలించి చేర్పులు మార్పులు ఏవైనా ఉంటే చర్చ పెట్టుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా నూతన రేషన్ కార్డుల మార్గదర్శకాలను గ్రామ వాట్సప్ గ్రూపులు న్యూస్ అధికారుల ద్వారా తెలియజేశామని అన్నారు.4 నూతన కార్యక్రమాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన చేసి లబ్ధిదారుల యొక్క ప్రాథమిక జాబితా గ్రామసభలలో పెడుతున్నామని ఎక్కడ ఎటువంటి దాపరికాలు లేకుండా పూర్తి పారదర్శకంగా ప్రజలకు తెలిసేలా పథకాల అమలు ఉంటుందని జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే వివరాలు అందించాలని మళ్లీ విచారణ చేయిస్తామని అన్నారు.ప్రాథమిక జాబితాలో అర్హులు ఎవరైనా లేని పక్షంలో గ్రామ సభలలో లేదా ఎంపీడీవో కార్యాలయం తహసిల్దార్ కార్యాలయాలలో ఉన్న ప్రజా పాలన కేంద్రాలలో మళ్లీ దరఖాస్తులను తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పథకాల లబ్ది చేకూరుస్తామని అన్నారు. గ్రామ సభ/వార్డు సభల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు జాబితా లో పేర్లు సరిచూసుకోనుటకు జాబితాలో పేర్లు లేని వారికి దరఖాస్తు పెట్టుకొనుటకు అధికారులు సహకరిస్తారని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం గ్రామ సభలలో పెట్టిన జాబితా ప్రాథమిక జాబితా మాత్రమేనని తుది జాబితా కాదని ప్రజలు ఎవరు ఆందోళన చెందకుండా ఉండాలని పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని అర్హులందరికీ పథకాలు అందుతాయని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం రూరల్ మండల ప్రత్యేక అధికారిణి/జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్ ఎంపీడీఓ కుమార్ ఏపీఎం శ్రీదేవి పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయలేని రాష్ట్ర ప్రభుత్వంపై దశలవారీగా ఉద్యమాలు. ఏఐఎస్ఎఫ్

వరంగల్, అక్షిత బ్యూరో:

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శరత్ అన్నారు మంగళవారం నగరంలోని సికేఎం కాలేజి రోడ్ లోని కార్యాలయంలో వరంగల్ మండల ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి శరత్ విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో ఉంటూ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు అలాగే రాష్ట్రవ్యాప్తంగా 7200 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉందని విద్యార్థులు వారు చదివిన కళాశాలలో చదువు అయిపోయిన తర్వాత సర్టిఫికెట్స్ తీసుకుందామంటే అక్కడున్నటువంటి విద్యాసంస్థల యజమానులు స్కాలర్షిప్స్ కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని ప్రభుత్వం ఏర్పడి సంవత్సర నర అవుతున్న కూడా రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించి రాష్ట్రానికి విద్యశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు అన్నారు ఈ కార్యక్రమంలో శివ కుమార్ అభిరామ్ వినయ్ రాకేష్ తదితరులు ఉన్నారు




# మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన దళిత నేతలు.

నడిగూడెం,అక్షిత న్యూస్:



కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన చైర్మన్ గా ఎన్నికైన నడిగూడెం గ్రామానికి చెందిన వేపూరి తిరుపమ్మ సుధీర్ ను నడిగూడెం గ్రామానికి చెందిన దళిత నేతలు దాసరి శ్రీనివాస్, కత్తి విజయ్, ఆదిమళ్ల సురేష్ కుమార్ లు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకుడిగా నీతి నిజాయితీగా పార్టీ కోసం కార్యకర్తల కోసం కష్టపడ్డ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ గుర్తించి పదవి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేసి గ్రామానికి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇవ్వాలి

ఖమ్మం /అక్షిత బ్యూరో :



అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇవ్వాలని టిడిపి ఖమ్మం నగర నాయకులు వడ్డెం విజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లో రేషన్ కార్డులు మరియు ఇళ్ల స్థలాలు ఉన్నా వాళ్ళకి ఇందిరమ్మ ఇల్లు స్థలాలు లేని వాళ్ళకి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అర్హత ఉన్నవారికి అందరికీ ఈ లబ్ది చేకూరే విధంగా చూడాలని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మరియు ఆ శాఖకు సంబంధించిన అధికారులను ఖమ్మం తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అడక్ కమిటీ సభ్యులు నగర మాజీ అధ్యక్షులు వడ్డెం విజయ్ కోరారు. ఈ అవకాశాన్ని 60 డివిజన్లోని ప్రజలు డివిజన్లో సభలో పాల్గొని దరఖాస్తులు చేయాలని పిలుపునిచ్చారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

కొమురవెల్లి అక్షిత న్యూస్:



కొమురవెల్లి మండలంలోని తపస్ పల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ వరంగల్ వారి ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సాంకేతిక సహకారంతో ఉచిత గర్భకోశావ్యాధుల చికిత్స శిబిరము నిర్వహించడం జరిగినది. ఈ శిబిరానికి 60 పశువులు రాగ వాటికి స్థానిక డాక్టర్ కాముని నితిన్ గర్భకోశ వ్యాధుల నిర్ధారణలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగినది. 50 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగినది. డాక్టర్ నితిన్ పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాలలో గోపాలమిత్ర సేవలను వినియోగించుకోవాలని కోరడం జరిగినది. చూసుకోవాలని రైతులకు సూచించడం జరిగినది.

# సంక్షేమ పథకాల గ్రామసభలో పారదర్శకంగా జరగాలి

## అనేకమంది అర్హుల పేర్లు జాబితాలో లేకపోవడంతో ప్రజల గందరగోళ పడుతున్నారు

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి




**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం ఈరోజు రావన్నపేట మండలంలో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో అధికారులు ప్రకటించిన అర్హుల లిస్టు తప్పులతడకగా ఉండి పేదలను గందరగోళపరిచే విధంగా ఉందని గ్రామ సభలు పారదర్శకంగా జరగడం లేదని సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య తెలిపారు. సిపిఎం మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు కోసం ఈరోజు పల్లివాడ,ఇస్కిళ్ల,లక్ష్మాపురం, నీర్నెంల,బాచుపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించగా దరఖాస్తు చేసుకున్న సంఖ్యకు అర్హుల సంఖ్యకు పొంతన లేకుండా ఉందన్నారు. అనేక మందిని అనర్హులను జాబితాలో చేర్చి నిజమైన అర్హులను కనీసం ప్రకటించడం లేదని అన్నారు.రేషన్ కార్డులు గతంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి మాత్రమే రావడం జరిగిందని ప్రజా పాలన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోలేదని తెలిపారు. దీని మూలంగా గ్రామాల్లో చాలామంది గందరగోళపడుతున్నారని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఉపాధి కూలీలకు ఇచ్చే 12 వేల రూపాయల లో అనేక షరతులు పెట్టి దానిని కూడా పేద ప్రజలకు దూరం చేస్తున్నారని అన్నారు. గ్రామ సభలు పెట్టి అర్హులను ప్రకటిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం కేవలం దరఖాస్తు చేసుకున్న వారిని మాత్రమే పేర్లు ప్రకటించి తూతూ మంత్రంగా గ్రామసభలు ముగిస్తున్నారనిన్నారు. అధికారుల నిలదీస్తే సమాధానం చెప్పకుండా దాటవేసి వెళ్తున్నారని ఇవేం గ్రామ సభలని ప్రశ్నించారు. రేపటి నుండి జరగబోయే గ్రామసభలు పారదర్శకంగా నిర్వహించకుంటే గ్రామ సభలను అడ్డుకుంటామని అర్హత కలిగిన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందివ్వాలని అర్హత లేని వారిని రాజకీయ జోక్యంతో పథకాలు అందిస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిన ఆనంద్ కల్లూరి నగేష్, కందుల హనుమంతు, గన్నబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్,గొరిగే సోములు,నీల ఐలయ్య,పల్లె సత్యం, గట్టు జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

# టీజేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావుని కలిసిన ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ కమిటీ



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

హైదరాబాదులోని టీజీవోస్ భవన్ నందు టిజిఓస్ రాష్ట్ర అధ్యక్షుడు టిజేఏసి సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ను నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ కార్యవర్గము కలిసారు. టిజిఓ అసోసియేషన్ రాష్ట్ర ఏలూరి శ్రీనివాసరావు తో పాటు కార్యదర్శి సత్యనారాయణ మరియు అసోసియేట్ అధ్యక్షులు శ్యామ్ నూతన కమిటీకి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూఖమ్మం జిల్లాలోని అన్ని ఉద్యోగ సంఘాలను కలుపుకొని జెఎసి పునర్నిర్మాణంలో కృషి చేయాలని ఉద్యోగుల సమస్యలను సేకరించి ఆ సమస్యల పరిష్కారానికి మీ వంతుగా కృషి చేసి ఉద్యోగుల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావుకొనిదెన శ్రీనివాస్ ఇరిగేషన్ ఫోరం రాష్ట్ర ట్రెజరర్ పూసపాటి శ్రీనివాస్ టీఎన్జీఓ రాష్ట్ర నాయకులు జడ్ ఎస్.జైపాల్ విజయ్ కుమార్ అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న ఉపాధ్యక్షులు ఎర్రా రమేష్ దేవత్ కరణ్ సింగ్ఎస్. లలిత కుమారి సహాయ కార్యదర్శులు భూసా చంద్రశేఖర్ యాకూబ్ పాషా ఏలూరి హరికృష్ణశీలం రాధికా రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరి పెద్దినేని రాధాకృష్ణ పబ్లిసిటీ సెక్రటరి ఎర్రమల్ల శ్రీనివాసరావుజిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అస్లాం నెల్లూరి విజయ పాల్గొన్నారు.

# ఉమ్రా యాత్రకు బయలుదేరిన కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ నుండి మక్కా ఉమ్రాయాత్రకు బయలుదేరిన మండల విద్యాధికారి కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సలీం షరీఫ్ కి ఆ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేసినారు. వారి యాత్రను దిగ్విజయంగా ముగించుకొని తిరిగి రావాలని కోరారు. జనవరి 21 నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు 15 రోజులు యాత్ర జరుగుతుందని తెలిపారు. ఉమ్రా యాత్ర ప్రతి ఆర్థిక స్తోమత గల ముస్లిం తన జీవితకాలంలో ఒకసారి హజ్ యాత్ర చేయాలి. జిల్ హజ్ నెల బక్రీద్ నెలలో మక్కా మదీనాను సందర్శించడానికి హజ్ యాత్ర అంటారు తర్వాత నెలలో మక్కా మరియు మదీనాను సందర్శించడం ఉమ్రా యాత్ర అంటారు. ఎంతో భక్తిశ్రద్ధలతో నిజాయితీతో సంపాదనతో వెళ్లాలి అక్కడికి వెళ్లి వచ్చినవారు తల్లి కడుపునుండి పుట్టిన శిశువు అంత పవిత్రంగా మారుతారు తర్వాత వారు అన్ని చెడుల నుండి దూరంగా ఉంటూ పవిత్రమైన జీవితం గడపాలి వారు కోరారు అనంతరం ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, వీర బ్రహ్మచారి బడుగుల సైదులు వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ టోర్నమెంటులో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన – చండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న

**చండూర్, అక్షిత న్యూస్:**

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ లో సోమవారం ఫైనల్ 8వ వార్డ్ గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న పాల్గొని ట్రోఫీ ని గెలుపొందిన టీం కి తనవంతు గా 10,000 రూపాయలు అందజేసి వారు మాట్లాడుతూ ఇలాంటి విజయాలు సాధిస్తూ జిల్లా రాష్ట్ర స్థాయి లో రానించాలి అని ఆయన యువతను కోరారు. ఈ కార్యక్రమంలో గండూరి జనార్దన్, భూతరాజు దశరథ, గండూరి నగేష్, కారింగు యాదయ్య, నక్కపోతు సురేష్, భారీ సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.





# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం.

## కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వం అర్హులైన రైతులకు నాలుగో విడత రుణమాఫీ నిధులు విడుదల చేసిన సందర్భంగా రైతుల పక్షాన వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పిఎసిఎస్ పరిధిలోని 154 మంది రైతులు తీసుకున్న 92 లక్షలు మాఫీ చేసిన సందర్భంగా ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. రెండు లక్షల పైన తీసుకున్న రుణాలు ఇంకా అనేక కారణాల చేత మిగిలి ఉన్న రైతుల రుణాలు కూడా త్వరలోనే మాఫీ అవుతాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరి రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.



# ఈ ఏడాది పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలి...





## పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి...!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఈ ఏడాది పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్ని మండలాల విద్యాధికారులను, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్ని మండలాల ఎంఈఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విజయోస్తు కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, స్టడీ అవర్స్ లో అన్ని సబ్జెక్టులపై పూర్తిస్థాయిలో విద్యార్థులచే సాధన చేయించాలని, ప్రతిరోజూ స్లిప్ టెస్ట్ లను నిర్వహించాలని, ఏదైనా సబ్జెక్టులో వెనుకబడి ఉండే విద్యార్థులపై మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి సబ్జెక్టులో వారు రాణించేందుకు అదనపు కృషి చేయాలని, అభ్యాస దీపికను పూర్తిచేయాలని, అందుకు తగ్గట్లు యాక్షన్ ప్లాన్ ను రూపొందించుకోవాలని, వసతి గృహాల్లోని వార్డెన్ లు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే ఫిబ్రవరి 3వ తేదిన అన్ని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు మాక్ టెస్ట్ నిర్వహిస్తామని, ఉపాధ్యాయులు, విద్యార్థులు నిత్యం బడికి హాజరు కావాలని, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, ప్రతిరోజూ ఆ హాజరు నివేదికలను సమర్పించాలని స్పష్టం చేశారు. బడి బయట పిల్లలను ఎక్కువ సంఖ్యలో గుర్తించాలని, గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్, ఆశా (లేదా) ఏఎన్ఎంలతో సమన్వయ సమావేశాలను ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీ కార్యాలయం నోటీసు బోర్డులో ప్రచురించాలని, గ్రామాల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే ఈ నెల 25 వరకు బాలల సంక్షేమ కమిటీ సమావేశాలను, వార్డు కమిటీ సమావేశాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, ఆయా నివేదికలను ఇవ్వాలన్నారు. అదే విధంగా పాఠశాలల స్థాయిలో సమావేశాలను (కాంప్లెక్స్ మీటింగ్) ఏర్పాటు చేసి, సబ్జెక్టుల వారీగా వెనుకబడి ఉన్న విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధించే విధంగా ఏం చేయాలి.. 10/10 సాధించ గల విద్యార్థులు ఎంత మంది.. అనే తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని అందుకు తగినట్లుగా ఎజెండాను రూపొందించుకొని, క్రమబద్ధంగా షెడ్యూల్ తయారు చేసుకోవాలన్నారు. అదే విధంగా ప్రజ్ఞోత్సవ కార్యక్రమంలో భాగంగా ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు మండల స్థాయిలో నృత్య మేళా, వ్యాస రచన, తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సరైన విధంగా చేపట్టి, విజయవంతం చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రతను సక్రమంగా నిర్వహించాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, ప్రతిరోజూ పాఠశాలల్లో ఫాగింగ్ చేయించాలని వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, జీసీడీఓ గౌసియా బేగం, పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఎంఈఓలు, హెడ్ మాస్టర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# 317 జీ వో లో విసిరివేయబడ్డ దంపతులను ఒక్కటి చేసిన హర్షవర్ధన్ రెడ్డి కి ధన్యవాదాలు

-పిఆర్టీయూ తెలంగాణ ఖమ్మం జిల్లా కమిటీ హర్షం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

గత ప్రభుత్వాలు 317 జీవో ను తీసుకువచ్చి స్థానికత లేకుండా ఉపాధ్యాయ దంపతులను చెట్టుకొకరు పుట్టకొకరులా విసిరివేస్తే పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు, టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఇట్టి విషయం పైన నాటి ప్రభుత్వం పైన అనేక పోరాటాలు చేసి 18 సార్లు అరెస్టు కాబడి చిట్ట చివరికి 317 పైన క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు అయ్యేంతవరకు పోరాడి 317 జీవోలో దంపతుల బదిలీలు మ్యూచువల్ మరియు మెడికల్ గ్రౌండ్ల కింద జీవో నెంబర్ 243,244,245 ఇప్పించి నేడు రాష్ట్రంలో సుమారు 824 మంది దంపతులను ఒకటి చేసిన హర్షవర్ధన్ రెడ్డి కి ఇట్టి విషయాన్ని సంఘము చెప్పగానే తీవ్రతను గుర్తించి వెంటనే జీవోలు విడుదల చేసి వారిని ఒకటి చేసిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిఆర్టియు తెలంగాణ ఖమ్మం జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేసారు. ఖమ్మం పట్టణంలోని హరిరామ్ నివాసంలో జీవో విడుదలైన సందర్భంగా సంఘ నాయకులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మినేని అనిల్ కుమార్ ముత్తినేని సురేష్ వీరేంద్ర సోందు బంగారయ్య కిషన్ ఐటీడిఏ విభాగ అధ్యక్షురాలు ఇందిర సుజాత లక్ పతి రఘు జిల్లా బాధ్యులు కృష్ణా రాథోడ్ రాష్ట్ర బాధ్యులు పోట్ల నాగేశ్వరరావు హరి ప్రసాద్ దుబాకల శ్రీనివాస రావు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటాం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మంగళ వారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ సభ కార్యక్రమంలో భాగంగా హాఫీజ్ పెట్ వార్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్నారు హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు జరిగే వార్డు సభల్లో అర్హులైన ప్రతీ ఒక్క రికి రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్లు,రైతుభరోసా తదితర పథకాలు అందేలా ప్రతిఒక్కరు కృషి చేయాలని ఆమె సూచించారు. అలాగే అర్హత ఉన్న ప్రతివారూ ఆందోళన చెందవద్దని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,కనకమామిడి నరందేర్ గౌడ్,సత్తార్,సయ్యద్ తహెర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు..



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

నడిగూడెం, అక్షిత న్యూస్:

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని తహశీల్దార్ సరిత తెలిపారు. మంగళవారం మండలంలోని వల్లాపురం, సిరిపురం, రామాపురం, బృందావనపురం, వేణుగోపాలపురం గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. రామాపురం గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ..అర్హుల జాబితాలలో పేర్లు రానివారు అధైర్య పడవద్దని గ్రామసభల ద్వారా దరఖాస్తు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారుల నుంచి సంక్షేమ పథకాలకు దరఖాస్తులను స్వీకరించారు. ఆయా గ్రామాలలో జరిగిన గ్రామ సభలలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్,ఎంపీఓ విజయలక్ష్మి, ఏవో దేవ ప్రసాద్, ఏపీఓ శ్రీనివాసరావు, ఏపీఎం రామలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపురెడ్డి సురేందర్ రెడ్డి,మొక్క లక్ష్మీ వీణ బిక్షపతి, శెట్టి సతీష్, కాసాని వెంకన్న,బొడ్డు గోవర్ధన్, వేల్పుల సోమయ్య, కొల్లు నరసింహారావు, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు...



# స్వర్ణ యుగమును తలపిస్తున్న కాంగ్రెస్ పాలన

## -జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాష్ట్రంలో ప్రస్తుతం అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలన స్వర్ణ యుగమును తలపిస్తుందని ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధిగమిస్తూ ప్రజా పాలన అందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుండి నాలుగు పథకాలను



అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యాచరణను రూపొందించిందని ఆయన తెలిపారు. ఈనెల 26 నుండి ప్రభుత్వం అందించనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులకు దరఖాస్తులు ఈ నాలుగు పథకాలకు అర్హులు సంబంధిత అధికారులు తెలిపిన విధంగా దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.

# గ్రామ సభలను విజయవంతం చేయాలి...!

## ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



ఈ నెల 26న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కొరకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో




గ్రామ సభల నిర్వహణ నేటి నుంచి ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓ, ఆర్డీఓలు, ఎస్డీసీలు, మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో జరుగుతోన్న ప్రజాపాలన గ్రామ సభలలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని చిల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని లింగాల ఘనపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పాల్గొనగా, జాఫర్గడ్ మండలంలోని జాఫర్గడ్ గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన గ్రామ సభ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయా గ్రామ సభల్లో వారు మాట్లాడుతూ.. ఈ నెల 26 నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళు ్ల, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్థులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని, ప్రధానంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారుల ముసాయిదా జాబితా



రూపొందించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా ఆయా ముసాయిదా జాబితాల వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుంచి కూడా అర్జీలు స్వీకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎటువంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు మండల కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జత చేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని భరోసా కల్పించారు. అదే విధంగా జిల్లాలో గల 12 మండలాల్లోని వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో జిల్లా, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, క్లస్టర్ అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, గ్రామ సభలను నిర్వహించారు.

# తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం 2025 రాష్ట్ర క్యాలెండర్ ఆవిష్కరణ





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..మంగళవారం**

హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం 2025 నూతన క్యాలెండర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర సలహాదారి బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సౌధాని భూమన్న యాదవ్ ల ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎం.పి ఆర్. కృష్ణయ్య ల చేతుల మీదుగా ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేసి అనంతరం గొర్రె కాపరుల సమస్యలపై వినతి పత్రం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18 శాతం ఉన్న గొల్ల కురుమలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు ఇవ్వాలని ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్లు నామినేటెడ్ పోస్టులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు మల్లన్న దేవాలయాలక చైర్మన్లు చదువుకున్న గొల్ల, కురుమ యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కలిపించాలని వినతి పత్రం ఇస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చేగొండ రాజన్న యాదవ్ సాయన్న సత్యనారాయణ నాయకులు పాల్గొన్నారు.

# తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజీ ,ట్రాఫిక్ సమస్యలు, మౌలిక వసతుల కల్పన కై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలనీ. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. మంగళ వారం రోజు నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజీ ,ట్రాఫిక్ సమస్యలు, మౌలిక వసతుల కల్పన పై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే , ఇంఛార్జి మార బోయిన రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు అన్ని డివిజన్లలో చాల వరకు రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ పాడైపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , అలాగే ఆఫీసులు అన్ని తెరుచుకున్నాయని ట్రాఫిక్ సమస్యలు కూడా పెరిగాయని , ఇళ్లకు ,ఆఫీసులకు చేరుకోవడానికి గంటల తరబడి సమయం పడుతూ సాఫ్ట్వేర్ ఉద్యోగులు,వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చాలా మంది ఇదే విషయాన్ని మా దృష్టికి తీసుకువచ్చారని కావున తక్షణమే రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ చేయాలని, ట్రాఫిక్ సమస్యలు తీర్చడానికి రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామి ఇవ్వడం జరిగిందన్నారు.



## ప్రజాపాలన కార్యక్రమం కి విశేష స్పందన..

పటాన్ చెరు అక్షిత ప్రతినిధి.. పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి ఉస్మాన్ నగర్ గ్రామంలో ప్రజా పాలన వార్డు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ , డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి పర్స శ్యామ్ రావు ఆధ్వర్యంలో ప్రజా పాలన వార్డు కార్యక్రమము పెద్ద ఎత్తున జరిగింది, ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు అంబిక, కౌన్సిలర్ చిట్టి, మరియు ఎమ్మార్వో ,ఆర్ఐ, హెల్త్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు నాయకులు గాండ్లా శ్రీనివాస్, ఉమేష్, రవీందర్



రెడ్డి, వినోద్ కుమార్, కావాలి రాములు, తలారి విష్ణు, పర్స రాములు, పాల్గొన్నారు. గతంలో రేషన్ కార్డులు రానివారు పెద్ద ఎత్తున అప్లై చేసుకున్నారు, అర్హులైన రైతులకు రైతుబంధు లభించిందని, ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వము 6 గ్యారంటీలను అమలు చేస్తుందని పర్స శ్యామ్ రావు అన్నారు.. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ రేషన్ కార్డులను అప్లై చేసుకోవాలని పర్స శ్యామ్ రావు ప్రజలకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# మీసా క్యాలెండర్లు-2025 ఆవిష్కరణ

### సబ్ కలెక్టర్ అమిత్, తహసీల్దార్ హరిబాబు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (మీసా)-2025 క్యాలేండర్లను స్థానిక సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, తహసీల్దార్ ఎన్.హరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్, సబ్ ట్రెజరీ ఆఫీసర్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాలెండర్ ప్రకారం విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మీసా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ఎ. జానిపాషా, ఎండీ. అజీముద్దీన్, ఉపాధ్యక్షుడు గులాం దస్తగిర్, అదనపు ప్రధాన కార్యదర్శి సాజిద్ అలీ, సహాధ్యక్షుడు నుస్రత్ ఆలీ, ఎండీ.అహ్మదుల్లా, మెహ్రూన్నిసా బేగం, జమాల్, గులాం అహ్మద్, మౌలానా, మొహమ్మద్ బిన్ అబ్దుల్లా, రషీద్, ఫిరోజ్ ఖాన్ పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని వినతి..

**చందా నగర్ అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని చందానగర్ మాజీ కౌన్సిలర్ కొండవీటీ సునీతప్రభాకర్ రెడ్డి లు చందానగర్ టూ అమీన్ పూర్ రోడ్ విస్తరణ పనులు తొందరగా చేపట్టాలని కోరుతూ జీ హెచ్ ఎం సి. చీఫ్ ఇంజినీర్ ను కలసి మాట్లాడి వినతి పత్రం అందజేశారు. దీనికి స్పందించిన చీఫ్ ఇంజినీర్ వర్క్ టెండర్ కు వెళ్ళిందనీ, తొందరలోనే పనులు చేపడతామని తెలిపినట్లు వారు తెలిపారు.ఏంటమాలాజీ కమిషనర్ కు కృతజ్ఞతలు...జీ హెచ్. ఎం సి. అసిస్టెంట్ కమిషనర్ పంకజ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చందానగర్ డివిజన్ లో దోమల బెడదా తీవ్రంగా ఉందని తెలిపిన వెంటనే స్పందించి తమ సిబ్బందినీ పంపి దోమల మందు పిచికారీ చేయించినందుకు ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మంద కృష్ణ మాదిగను అవమానించిన వ్యక్తిపై చర్య తీసుకోవాలి.

### ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ల సురేష్ మాదిగ డిమాండ్.

**మంగపేట, అక్షిత న్యూస్ :**

ములుగు జిల్లా మంగపేట మండలం పోలీస్ స్టేషన్ లో ఎస్సై టివిఆర్ సూరి కు పిటిషన్ ఇవ్వడం జరిగింది.మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి పై చర్య తీసుకోవాలని కోరుతూ మంగపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుఎస్సీ వర్గీకరణ జరగడమే సామాజిక న్యాయమే ధ్యేయంగా మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా సమాజం కోసం అలుపెరుగని పోరాటం చేస్తుంటే పసుల రామ్మూర్తి అనే వ్యక్తి ప్రజలను రెచ్చగొట్టే విధంగా మందకృష్ణ మాదిగ ని కించపరిచే విధంగా అవమానకరంగా మాట్లాడిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై చట్టపరంగా చర్యలను తీసుకోవాలని, రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వాళ్లకు ఈ దేశంలో ఉండే అర్హత లేదని అసభ్యంగా రెచ్చగొట్టే మాటలు మాట్లాడినందుకు వెంటనే అతనిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలి వర్ధిల్లాలి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న నాయకత్వం ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి మంగపేట మండల నాయకులు మంగపేట పెద్దలు మాదిగ గుండేటి సత్యం మాదిగ ,లంజపెల్లి రాజు మాదిగ ,లంజపెల్లి రవీందర్ మాదిగ ,లంజపెల్లి సమ్మయ్య, లంజపెల్లి తరుణ్ మాదిగ, లంజపెల్లి సిద్దు మాదిగ, తదితరులు పాలుగోన్నారు.

# ఉత్తమ్‌తోనే అభివృద్ధి సాధ్యం

### డిసిసి ఓబీసీ చైర్మన్ శెట్టి రామచంద్రరావు

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**



సూర్యాపేట జిల్లా మేళ్లచేర్వు మండలం రేవురు గ్రామం గంగపాలెంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు ద్వారా మంజూరు చేసిన సీసీ రోడ్డులను సూర్యాపేట జిల్లా డీసీసీ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ శెట్టి రామచంద్రరావు పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాత్రమే హుజూర్ నగర్ నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని, జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని,రేవూరు గ్రామం ఇంకా అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, అరమాస శ్రీనివాస రావు, మాజీ ఎంపీటీసీ బొమ్మ కంటి కొండలు,విప్పకుంట్ల సుధాకర్ రెడ్డి, సాధం సత్యనారాయణ,పసుపులేటి హనుమంతురావు,రంగా లక్ష్మి నారాయణ, సీతారామయ్య, సాధం కోటయ్య, బొమ్మకంటి బ్రహ్మయ్య, కొమ్ము కొండయ్య, మాజీ ఎంపీటీసీ డొక్కా శంబయ్య, మేగడ సీతయ్య, జూనేబోయిన అచ్యుంతరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలి

### ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన హామీ ప్రకారము సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానమునే కొనసాగించాలని వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈరోజు మిర్యాలగూడ కేంద్రంలో వివిధ ఉపాధ్యాయ ,అధ్యాపకులను కలిసి ఓట్లను అభ్యర్థించినారుఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మంత్రుల కమిటీని వేసిన ప్పటికీ పరిష్కారం ఖాళీదన్నారు టీచర్లు తమ అవసరాల కోసం పెట్టుకున్న జిపిఎఫ్, జిఐఎస్ లోన్లు , సరెండర్ లీవులు బిల్లులు గత ఏడాది నుంచి పెండింగ్లో ఉన్నవి, పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఉద్యోగ విరమణ వయసు పెంచే ఆలోచనను విరివించు కోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఇచ్చినట్లుగానే తెలంగాణలో కూడా స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్ ఇచ్చి పెన్షన్ కు బెనిఫిట్ కల్పించాలని కోరారు. శాసనమండలికి గెలిపిస్తే అన్ని యాజమాన్యాలు ఎయిడెడ్ మోడల్ స్కూల్స్ గురుకుల కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులకు జీరో ఒన్, జీరో పద్దు ద్వారా వేతనాలు చెల్లింపులు జరుపుటకు , యూనివర్సిటీ, మెడికల్, అగ్రికల్చర్, వెటర్నరీ, ఇంజనీరింగ్, నవోదయ కేంద్ర పాఠశాలలో అధ్యాపకుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ పన్నాల గోపాల్ రెడ్డికి టిజిఎస్ పార్టీ నల్గొండ జిల్లా పూర్తి మద్దతు తెలిపారు. విద్యార్థి దశ నుండి ఉపాధ్యాయ ఉద్యమంలో ఉన్నారని, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ పొందిన విద్యారంగా సమస్యల పట్ల స్పందిస్తూ పనిచేస్తున్నారు. ప్రశ్నించే గొంతుకు, ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు గోపాల్ రెడ్డిని అధ్యాపక, ఉపాధ్యాయులు అందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో టీజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు లావూరి క్రాంతి కుమార్. సత్య ప్రకాష్ నాయుడు, పి జానయ్య పాల్గొన్నారు.

# కొంపల్లి లో ఘనంగా.ప్రజా పాలన వార్డు సభ..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



కొంపల్లి పురపాలక పరిధిలో ఘనంగా ప్రజా పాలన వార్డుల్లో సభ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం.ఉదయం 10.00 గంటలకు ఎస్సీ కమ్యూనిటీ హల్ వద్ద మున్సిపల్ ఛైర్ పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్ ఆధ్యక్షతన వార్డు సభకు ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి జిల్లా ఆర్డీవో శ్యాంప్రసాద్ దుండిగల్ గండి మైసమ్మ మండల. తాసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ హాజరయ్యారు కమీషనర్ కె .శ్రీహరి ప్రారంభించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను వార్డు ప్రజలకు వివరించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దరఖాస్తు దారుల జాబితాన్ని చదివి వినిపించారు.జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. నేడు 1,3,5 వార్డులలో ఉదయం 9:00 గం"ల నుండి 12:00 గం"ల వరకు అలాగే మధ్యాహనం 2:00 గం"ల నుండి 05:00 గం"ల వరకు 2,4,6 వార్డుల యందు వార్డు సభలను నిర్వహించారు ఈ.కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లు ఎ.శకుంతల జె మంజుల యం సువర్ణ బి. విద్యా పి.వసంత ప్రజలు మున్సిపాల్ అధికారులు పాల్గొన్నారు...

